


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

గురువారం 16 మార్చి 2023

పోలీసు కమిషనర్‌ను కలిసిన వరంగల్ కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావీణ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ప్రావీణ్యకు పోలీసు కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

ఆరుగురు ఎస్సైల బదిలీలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైల బదిలీలు జరిగాయి. ఈ మేరకు బుధవారం పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాజీపేట అటాచ్డ్ ఎస్సై ఎన్ వెంకటేశ్వర్లును వంగర పోలీసు స్టేషన్‌కు, వంగర ఎస్సై ఎస్. మౌనికను వీఆర్‌కు, మట్టెవాడ నుండి ఎం. మహేందర్‌ను ముల్కనూరుకు, ముల్కనూర్ నుండి ఎ. ప్రవీణ్‌కుమార్‌ను వీఆర్‌కు, సుబేదారి ఎస్సై బి. అనితను వీఆర్‌కు జనగామ ఎస్సై ఎన్. జీనత్‌ను వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

మార్చి 17 నుండి 29 వరకు నిర్వహించే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని జలగలంచ, మొండాల తోగు, కొండపర్తి, లవ్వాల గొత్తి కోయగూడేల్లో గొత్తికోయ ఆదివాసి గిరిజనులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు తమ హక్కుల సాధన కోసం కొట్లాడి తెచ్చుకున్న, కార్మిక హక్కులను చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు కంపెనీలకు ప్రజా ధనం దోచి పెట్టేలా కుట్ర పన్నుతోందన్నారు. 44 చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్స్‌గా విభజించిందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు తో సబ్సీ డీలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 100 నుంచి 200 రోజులకు పెంచి రోజుకు కనీస వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించి కొనుగోలు గ్యారెంటీకి పార్లమెంటులో చట్టం చేయాలని అన్నారు. మార్చి 18న గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో జరిగే పార్టీ భారీ బహిరంగ సభను మేధావులు కార్మికులు కర్షకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అటవీ హక్కు చట్టం-2006 దేశంలో అమలుపరచాలని అన్నారు. కాస్తు కబ్జాలో ఉన్న గిరిజనులు, ఇతర పేదలకు హక్కులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలకు జీవో-58 ప్రకారం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం హుంగయ్య, జోగయ్య, భామను సోమయ్య, కోసయ్య, లక్ష్మయ్య భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో మూడ్రోజులపాటు జన చైతన్య యాత్ర

- 17న ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నేతృత్వంలో ప్రారంభించనున్న జన చైతన్య యాత్ర వరంగల్ జిల్లాలో ఈనెల 17న ప్రారంభం కానుంది. ఈ యాత్ర 17న వరంగల్‌లోని ఆజాంజాహి మిల్లు మైదానంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బహిరంగసభ జరుగనుంది. ఈ సభలో సీపీఐ(ఎం) కేంద్ర ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రసంగించి యాత్రను ప్రారంభిస్తారు. రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మీ, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ రంగయ్య పాల్గొననున్నారు. అనంతరం బైక్‌ర్యాలీ ముందుకు సాగుతుండగా జన చైతన్యయాత్ర మహబూబాబాద్‌కు బయలుదేరుతుంది. 17న హన్మకొండలోని కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ఉదయం 8గంటలకు బైక్‌ర్యాలీ ప్రారంభమవుతుంది. 'కుడా' గ్రౌండ్‌లో ఏర్పాటు కానున్న బహిరంగసభలో తమ్మినేని వీరభద్రం ప్రసంగిస్తారు. అనంతరం బైక్‌ర్యాలీ బయలుదేరి వరంగల్ ఆజాంజాహి మైదానానికి చేరుకుంటుంది. ఆజాంజాహి మిల్లు మైదానంలో బహిరంగ సభ ముగిశాక బైక్‌ర్యాలీతో యాత్ర సాయంత్రం 6.00 గంటలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి యాత్ర చేరుకుంటుంది. అక్కడ జరుగనున్న బహిరంగసభలో వక్తలు ప్రసంగిస్తారు. మహబూబాబాద్‌లోనే బస చేసి ఈనెల 18న ఉదయం 11గంటలకు ములుగు జిల్లాకేంద్రానికి యాత్ర చేరుకుంటుంది. ములుగులో నిర్వహించే బహిరంగసభలోనూ వక్తలు ప్రసంగిస్తారు. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అదే రోజు మధ్యాహ్నం 1గంటలకు యాత్ర చేరుకుంటుంది. ఇక్కడ బహిరంగసభ జరుగుతుంది. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు ములుగు జిల్లా పస్రాకు యాత్ర చేరుకుంటుంది. పస్రాలోనూ బహిరంగసభను నిర్వహిస్తారు. పస్రాలోనే యాత్రలో పాల్గొంటున్న నేతలు బస చేస్తారు. ఈనెల 19న ఉదయం 10.30 గంటలకు యాత్ర ములుగు జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడుకు చేరుకుంటుంది. అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు వెంకటాపురం, సాయంత్రం 5గంటలకు చర్లకు చేరుకొని బహిరంగసభల్లో పార్టీ నేతలు ప్రసంగిస్తారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య

నవతెలంగాణ- మట్టెవాడ

సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర ప్రారంభ బహిరంగ సభ కు ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని, సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్ అధ్యక్షతన బుధవారం రామన్నపేటలో బహిరంగ సభ ప్రచార రథానికి ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడాలననే ప్రధాన లక్ష్యంతో సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే మార్చి 17న ఉదయం 10 గంటలకు వరంగల్ ఆజంజాహి మిల్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.



బహిరంగ సభకు జన చైతన్య ప్రారంభంకులు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అతిథులుగా కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, యాత్ర బృందం నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రామన్నపేట ఏరియా కార్యదర్శి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం బాబు మాట్లాడుతూ... మార్చి 17న ఆజంజాహి మిల్ గ్రౌండ్ సబ్ బహిరంగ సభకి రామన్నపేట రఘునాథ్ కాలనీ, పాపయ్యపేట, ఓఎస్ నగర్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరిపెల్లి బాబు, సుశీలమ్మ, అజ్మత్, రంజిత్, రాజమ్మ, సుధాకర్ శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నీట్ పీజీ ఫలితాలలో చెల్పూర్ విద్యార్థికి జాతీయస్థాయి 515ర్యాంకు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన బొలినేని సాయికుమార్ నీట్ పీజీ ఫలితాల్లో జాతీయస్థాయిలో 515 ర్యాంకు సాధించాడు. బొలినేని వెంకటేశ్వరరావు పద్మ రేఖ దంపతుల కుమారుడు తాజాగా విడుదలైన ఆలిండియా నీట్ ఫలితాలలో జాతీయస్థాయిలో 515 ర్యాంకు సాధించి ప్రతిభను చాటాడు. సాయికుమార్ హైదరాబాదులోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీ లోమెడిసిన్ పూర్తి చేశారు. వెంకటేశ్వరరావు చెల్పూర్ గ్రామంలో వ్యవసాయం చేయిస్తూ తన పిల్లలిద్దరిని అత్యున్నత చదువులు చదివిస్తున్నారు. తల్లి పద్మరేఖ చెల్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. నిన్న రాత్రి విడుదలైన పిజీ నీట్ ఫలితాల్లో 800 మార్కులకుగాను 644 మార్కులు సాధించి జాతీయస్థాయిలో విజయ కేతనం ఎగిరేసారు. సాయికుమార్ నీట్ ఫలితాల్లో 515 ర్యాంకు రావడం పట్ల తోటి ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తి చేసి అర్హుల జాబితా ప్రకటించాలి : జిల్లా జేఏసీ

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తి చేసి అర్హుల జాబితా ప్రకటించాలని జిల్లా జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ పాల్గొనినగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్, జిల్లా ఇన్చార్జి బోట్ల కార్తిక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నెమలి నరసయ్య, నాయకపోడు పోడుదెబ్బ రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు మధు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్న మోహన్, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ...అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం చందులాల్ మంత్రిగా ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు అయితే ఇప్పటివరకు పూర్తి చేయలేదని ఆరోపించారు. ఇంకెన్ని సంవత్సరాలకు డబుల్ బెడ్ రూమ్‌లు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. నిర్లక్ష్యం వీడి డబుల్ బెడ్రూం లు వెంటనే పూర్తి చేయాలని, అర్హుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొలుగూజు రత్న, గద్దల లక్ష్మీ, అరుణ, విజయ, రాధక్క, తదితర మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఉపాధి కూలికి న్యాయం: ఎస్ఐ తాజుద్దీన్

నవతెలంగాణ-వెంకటాపూర్

జవహర్ గ్రామానికి చెందిన కూలి సమ్మక్క కొన్ని రోజులుగా ఉపాధి పనికి వెళ్లగా ప్రతి వారానికి పడే డబ్బులు తప్పి దారి వేరే వ్యక్తి ఖాతాలోకి రూ. 26వేలు పడ్డాయి. బాధితురాలు సమ్మక్క స్థానిక ఎస్సైని సంప్రదించగా స్పందించిన ఎస్సై తాజుద్దీన్ తిరిగి సమ్మక్కకు ఆ వ్యక్తి నుండి డబ్బులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఇప్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ సమ్మక్క బ్యాంకు ఖాతా తప్పుగా ఉండటం వల్ల హన్మకొండ కు చెందిన వ్యక్తి ఖాతాలో ఆమె డబ్బులు జమ అయ్యాయన్నారు. తిరిగి సదరు వ్యక్తి నుండి డబ్బులు రికవరీ చేసి సమ్మక్కకు న్యాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ సునీత అసిస్టెంట్ సునీల్ సురేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో ఇంటర్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగిందని, బుధవారం మొదటి రోజున ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ భాష పేపర్ -1 పరీక్ష జరగగా (1938)మంది పరీక్షకు హాజరు కాగా, 195మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి పి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో 10 ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో జనరల్, వొకేషనల్ కలిపి 2133మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా 1938మంది హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 2133మందికి గాను 1995 మంది హాజరు కాగా, 138మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. అలాగే వొకేషనల్ 1938మందికి గాను 1816మంది హాజరు కాగా 122మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా 93.53శాతం హాజరయ్యారని తెలిపారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాకారం లోని టీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను పరిశీలించారు. పిల్లల హాల్ టికెట్ నంబర్లు కనపడే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షా తీరును, హాజరైన విద్యార్థుల వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరిని అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రంలో జనరల్ 120 మందికి గాను 115 మంది హాజరుకాగా, 5గురు గైర్హాజరు అయ్యారని, అలాగే, వొకేషనల్ 136 మందికి గాను, 125 మంది హాజరు కాగా, 11 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్‌కు తెలిపారు.

పరీక్షల నిర్వహణకు పటిష్టమైన భద్రత : జిల్లా ఎస్పీ

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పరీక్షలు బుదవారం నుంచి జరుగుతుండగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పరీక్షా జరుగుతున్న విధానం, భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులందరు పరీక్షలు ప్రశాంతంగా ఏకాగ్రతతో రాసి మంచి ఉత్తీర్ణతత సాధించాలని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించబడే ఇంటర్మీడియట్ పరీక్షలు పారదర్శకంగా జరిగేలా ఎటువంటి అవకతవకలకు తావులేకుండా బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ పరీక్ష నియమాల ప్రకారం తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఎగ్జామ్స్ రాసే విధంగా తగు ఏర్పాట్లను చేశామని అన్నారు. ములుగు డివిజన్‌లో 6 పరీక్ష కేంద్రాలు, ఏటూరునాగారం డివిజన్‌లో 4 పరీక్ష కేంద్రాలు మొత్తంగా 10 పరీక్ష కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం ప్రాంగణం చుట్టుపక్కల అన్ని జిరాక్స్ షాప్స్ మూసివేశామని అన్నారు. అనఅధికార వ్యక్తులకు పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశం లేదని, వీటిని పర్యవేక్షించడానికి ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ సిబ్బందిని నియమించామని తెలిపారు. స్థానిక ఎస్సై, సిఐలు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. పరీక్ష ప్రశ్నా పత్రం,



జవాబు పత్రాలు భద్రపరచు స్ట్రాంగ్ రూమ్ వద్ద ఆర్మ్డ్ ఫోర్స్ తో భద్రత కల్పించామని అన్నారు. ఎస్సైలు,ఏఎస్ఐల ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్స్ నియమించి పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చూస్తున్నామని ఎస్పీ తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ తనిఖీ

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని శాంతంగా జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, స్థానిక తాసిల్దార్ పుల్యనూరు శ్రీనివాస్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్‌తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ఆయా గదులలో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. బుధవారం నాటి ఫస్ట్ ఇయర్ పరీక్షకు 225 మందికి గాను 186 మంది హాజరయ్యారని, మిగతా 39 మంది విద్యార్థులు గైరాజరయ్యారని కళాశాల చీఫ్ సూపర్డెంట్(సిఎస్) అనిల్ తెలిపారు. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీసీ పుటేజీని పరిశీలిస్తూ, ప్రశ్న పత్రాల బండిళ్లను నిర్ణీత సమయానికే తెరిచారా, నిబంధనలను పాటించారా అన్న అంశాలను గమనించారు. అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచుతూ ప్రశాంతంగా పరీక్షలు నిర్వహిస్తుండడంతో అడిషనల్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

మొదలైన ఇంటర్ పరీక్షలు

ఏటురునాగారం ఐటీడీఏ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలకు పెద్ద ఎత్తున మొదటి సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు. బుధవారం తెలుగు పేపర్ కావడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు నిర్ణయించిన సమయం ప్రకారం విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 298 మందికి 257 మంది హాజరు కాగా 41 మంది గైర్హాజర్ అయ్యారని, ఒకేషనల్ 64 మందికి 61 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ భగవద్గీత తెలిపారు. అలాగే గురుకుల బాలికల కళాశాలలో 134 మందికి 123 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ వసుందర తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాలకు వెళ్లే ముందు విద్యార్థులను స్క్రీనింగ్ చేసి లోపటికి పంపినట్లు పరీక్ష కేంద్రాల ఇన్‌చార్జ్‌లు తెలిపారు. తాగునీటి వసతి, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే పరీక్ష కేంద్రాలను స్థానిక తహశీల్దార్ సంజీవ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. పల్లెల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రైవేటు వాహనాలలో తరలివచ్చారు.



మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తముగా 8 పరీక్షా కేంద్రాలలో మొత్తము 1861 మంది విద్యార్థులు కెటాయించబడగా 1721మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా 140మంది విద్యార్థులు గైహాజరయ్యారు. ఈ పరీక్షలకు ఫ్లయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్, జిల్లా పరీక్షల కమిటీ స్క్వాడ్ పూర్తిస్థాయిలో పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో మొదటి రోజు 226 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 216 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెంట్ జే వెంకన్న తెలిపారు. విద్యార్థులందరూ నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు అవసరమైన వెలుతురు వైద్య శిబిరము తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటిరోజు ఎగ్జామ్ నిర్వహణ సందర్భంగా ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ స్థానిక తహసిల్దార్ అల్లం రాజకుమార్ పరీక్షా కేంద్రం పనితీరును పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులు నిర్భయంగా పరీక్ష రాయాలని మనోధైర్యంతో ముందుకు పోవాలని సూచించినట్లు తెలిపారు. తెలుగు హిందీ సాంస్కృత భాషలలో పరీక్ష నిర్వహించమన్నరు.

చిట్యాల : మండల కేంద్రంలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అలాగే మోడల్ స్కూల్లో పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. మోడల్ స్కూల్లో 285 మందికి గాను 275 మంది విద్యార్థులు హాజరయ్యారు ప్రభుత్వ కళాశాలలో275 గాను263 మంది హాజరయ్యారు. ఒకేషనల్ లో 60 మంది గాను 54 మంది హాజరై పరీక్షలు రాసారని ఆయా పరీక్ష కేంద్రాల సూపరంటెండెంట్లు రాజ్‌కుమార్, రాకేష్ తెలిపారు. పరీక్ష కేంద్ర ఆవరణలో 144 సెక్షన్ అమలులో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.



కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్‌రావుకు ఘనస్వాగతం

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా ఎన్నికై మొదటి సారి బుధవారం ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ అర్చకులు సిబ్బంది నూతన కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనకు స్వామి వారికి సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, కేటీఆర్‌కు, తమ అభిమాన నాయకుడు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారికి సేవ చేస్తూ దేవస్థానం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సందర్శకులకు , కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఆయనవెంట ధర్మకర్త అడప సమ్మయ్య కామిడీ రాంరెడ్డి రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.



ఘనంగా కాన్షీరామ్ జయంతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి


మండలకేంద్రంలో కాన్షీరాం 89వ జయంతి వేడుకలను బుధవారం డీఎస్పీ మండల అధ్యక్షుడు జన్నె లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రమేష్ హాజరై కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల స్వరాజ్యాన్ని నిర్మించడానికి విశారదన్ మహారాజ్ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. మండల ఉపాధ్యక్షులు బండారి కుమార్, ప్రధాన కార్యదర్శి దూడపాక రాజు, శ్రీకష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఈ.సి.ఐ.ఎల్ , సీ.ఎస్.ఆర్. నిధులతో 536 మంది దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయ పరికరాలు మరియు ప్రభుత్వ హెల్త్ సెంటర్లకు డెలివరీ టేబుల్ బెడ్స్, మెడికల్ పరికరాలు అందించేందుకు ముందుకు వచ్చి సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసినందుకు ఈ.సి.ఐ.ఎల్. సంస్థకు ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే దివ్యాంగులకు అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇది సాధ్యమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా దివ్యాంగులకు 3016 ప్రతినెల పెన్షన్ అందిస్తున్నామని అన్నారు. జిల్లాలో దాదాపు 7500 మంది దివ్యాంగ లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ అందుతుందని తెలిపారు. దివ్యాంగులకు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోట దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, భూపాల్‌పల్లి జిల్లాలో రాష్ట్రంలోనే తొలిసారిగా దివ్యాంగులకు సంక్షేమ భవనం నిర్మించుకున్నామని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో దివ్యాంగులకు ప్రత్యేక హెూదా ఏర్పాటు చేసి పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి లోని దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి డిగ్రీ చదివేందుకు వీలుగా వాహనాలు అందజేస్తామని, దీనికోసం క్షేత్రస్థాయిలో అధికారులు నివేదికలు తయారు చేసే సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత దళిత బంధు కార్యక్రమం అమలుకు చర్యలు తీసుకుంటుందని, దళిత వర్గాల్లోని దివ్యాంగులకు దళితబంధు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ లబ్ధిదారులకు సహాయ పరికరాలు ఇంటి వద్దకు వెళ్లి అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు కషి చేస్తామని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో దివ్యాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని, గత ఆగస్టు మాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి తరువాత చిట్యాల, భూపాలపల్లి, కాటారం మండలాల్లో దివ్యాంగుల స్క్రీనింగ్ చేపట్టి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇప్పుడు పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు జిల్లాలో ఆసరా పెన్షన్‌ల కోసం సదెరం సర్టిఫికెట్ ఇబ్బంది ఎదురైన సందర్భంలో ప్రత్యేక చర్యలు తీసుకుని పరిష్కరించామని, గత సంవత్సరం 1500 నూతన సర్టిఫికెట్లు పంపిణీ చేసి ఆసరా పెన్షన్ మంజూరు చేసామని తెలిపారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, పరికరాల పంపిణీ కార్యక్రమం అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణి సిద్ధు,వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఈసీఐఎల్ సంస్థ నుండి వేణుబాబు సిఎంఓ, భవాని శంకర్ డిజిఎం, షాకీర్ అల్లం కో నుండి రాజేష్ సీనియర్ మేనేజర్, సిపిఓ సామ్యూల్, బీసి సంక్షేమ శాఖ అధికారి శైలాజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీరాం, పీఎస్‌సిఎస్ చైర్మన్ మేకల సంపత్, జడ్పీటీసీలు స్థానిక వార్డు కౌన్సిలర్లు, జిల్లా వికలాంగుల అధ్యక్షులు లింబాద్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సీబీఐ మాజీ డైరెక్టర్ విజయరామరావుకు ఘన నివాళి

నవతెలంగాణ - ములుగు



సీబీఐ మాజీ డైరెక్టర్, మాజీ మంత్రి విజయరామారావు మృతిచెందగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క బుధవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఏటూరు నాగారం మండలానికి చెందిన విజయరామారావు అకాల మరణం తీరని లోటని అన్నారు. అనంతరం విజయరామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాల

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ వినోద వీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. సభ సభ్యులు(ఎంపీటీసీలు), సర్పంచులు, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, అధికారులు వారి ప్రగతి నివేదికలతో మధ్యాహ్నం 12 గంటల లోపు హాజరు కావాలని కోరారు.

అక్రమ అరెస్టులు చేసి పోరాటాలు ఆపలేరు : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

దేశంలో ప్రధాని మోడీ ఆదానికి దేశ సంపద దోచి పెట్టి అక్రమాలకు పాల్పడిన అంశాలపై, ఆదానీ షేర్ల పతనం, అంశాలపై పార్లమెంటరీ కమిటీ వేయాలని, క్రోని కాపాట లిజంకు వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం చలో రాజభవన్ కార్య క్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క ను పోలీసులు అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి,విమానయాన సంస్థలను ప్రైవేట్ పరం చేసే కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఆదానీ, అంబానీలను, కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నదని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్య స్తంగా తయారైందనీ, దేశం లో రాష్ట్రం లో ప్రశ్నించే గొంతు నొక్కే నీచ సంస్కృతి బీజేపీదేనని అన్నారు. 2014 లో అధానీ ప్రపంచ కుబేరుల లో 609 వ స్థానం ఇప్పుడు ప్రపంచ కుబేరుల జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడని అన్నారు. మోడీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచారన్నారు.

ఏటూరునాగారంలో బస్ డిపో, ములుగులో బస్ స్టేషన్ ను అధునికరించండి



ఏటూరునాగారంలో బస్సు డిపో, ములుగు జిల్లా కేంద్రంలో బస్‌స్టేషన్‌ను ఆధునికరించాలని హైదరాబాద్‌లో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను ఎమ్మెల్యే సీతక్క బుధవారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ములుగు జిల్లా వెనుకబడిన ప్రాంతం విస్తరణలో పెద్దదని, అబివృద్ధి లో మాత్రం చిన్నదని అన్నారు. బొగత, లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం,లక్నవరం, సమ్మక్క సారలమ్మ మేడారం జాతర, ఇటీవలే యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఇలా అనేక పర్యాటక కేంద్రాలు ఉన్నప్ప టికీ అభివృద్ధిలో వెనుకబాటుకు గురవుతుందన్నారు. రాత్రి 7 గంటలు దాటితే కనీసం హన్మకొండ నుండి ములుగు ప్రాంతానికి బస్ కూడా నడువదన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేసి అనేక ప్రమాదాలకు గురై చాలా మంది చనిపోతున్నారన్నారు. ములుగు జిల్లా ఏర్పాటు జరిగి 4 యేండ్లు పూర్తి కావస్తున్న నూతన బస్ స్టాండ్ లేదనీ, ఇప్పుడు ఉన్న బస్ స్టాండ్ పూర్తిగా శిథిలావస్థలో ఉందన్నారు. ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటు చేస్తే ఆంధ్ర ప్రదేశ్,ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా ఇలా అనేక రాష్ట్రాలకు ప్రయాణం సులువు అవు తుందన్నారు. ఇదేవిషయమై అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా చొరవచూపి మంజూరు చేయాలని కోరారు.



సకాలంలో డబ్బులు చెల్లించాలి : జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల

ఉపాధి హామీ పనులు కూలీలందరిక కల్పించి సకాలంలో డబ్బులు చెల్లించాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామయ్య ఆధ్వర్యంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై మాట్లాడారు. వేసవి దృష్ట్యా ఉపాధిహామీ పనుల్లో వేగం పెంచి ప్రతి కూలికి సకాలంలో డబ్బులు అందించేలా ఈజీఎస్ సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకష్ణ, ఏపీఓ అలీం పాష, ఈసీ రంజిత్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. బుధవారం మండలంలోని కైలాపూర్, తిరుమలపూర్, గుంటూరుపల్లి గ్రామాల్లోని లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని కైలాపూర్, తిరుమలపూర్, గుంటూరుపల్లి గ్రామాల్లోని ముగ్గురు లబ్దిదారులకు మంజూరైన రూ.80వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచులు చింతల శ్వేతాసుమన్, పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కట్కూరి పద్మానరేందర్, తీర్మలపూర్ ఎంపీటీసి చేరాల సౌభాగ్యం సదానందం, గ్రామ శాఖ అధ్యక్షులు ఈజ్జిగిరి ఆనందం, ఉపసర్పంచ్ జోగు భానుచందర్, మాజీ ఎంపిటిసి పిట్ట సురేష్, కుస ప్రశాంత్ రెడ్డి, కైలాపూర్ శాఖ అధ్యక్షులు దానవీర రమేష్, నాయకులు ఓదెలు, హరీష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ బ్యాండ్ కమ్ డీజే కళాకారుల సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలో బ్యాండ్ కమ్ డీజే కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ములుగు బొడ్రాయి వద్ద బుధవారం సమావేశం నిర్వహించారు. మండల గౌరవ అధ్యక్షులు జె పైడి బాబు, ఎండి సుకూర్ హాజరై మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ములుగు మండల అధ్యక్షుడుగా చుంచు రవి, ఉపాధ్యక్షులుగా కొడారి సాంబయ్య కార్యదర్శిగా ఎండి అంకుస్, ప్రచార కార్యదర్శి దర్గుల ఐలయ్య కోశాధికారిగా గడ్డం శ్యామ్‌బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాండ్ వాయిద్య కళాకారులు గత 25 సంవత్సరాలుగా అనేక రకాల కార్యక్రమాలకు సేవలందిస్తున్నారని అన్నారు. వాటి స్థానంలో డీజే రావడంతో బ్యాండ్ వాయిద్య కళకారులు ఉపాధి కోల్పోవడం జరిగిందని అన్నారు. దీంతో బ్యాండ్ కళాకారులు, డీజేలను అనుసంధానం చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. దీంతో ఇరువురికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ఎన్నికైన సభ్యులు అందరూ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడి బాబు, ఎండి సుకూర్‌లకు కృజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కళాకారులు సంగు ఓదెలు,తంగేళ్లపల్లి కుమార్, వైనాల తిరుపతి, డారి భాస్కర్, కొడపాక రమేష్, సంగు కళ్యాణ్,కొడారి కిరణ్, చుంచు రాకేష్, రాచర్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



నిధులు కేటాయించాలి : కోఆప్షన్ ఫోరం

నవతెలంగాణ-చిట్యాల

ముస్లిం కబ్రిస్తాన్ ప్రార్థన మందిరాలకు నిధులు కేటాయించాలని మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గురువారం హైదరాబాదులోని మంత్రి చాంబర్‌లో కో ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రాజమహమ్మద్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మోహిబుద్దీన్, బీఆర్ఎస్ మైనార్టీ శాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ నయీముద్దీన్‌తో కలిసి వారు మాట్లాడారు. నియోజకవర్గ ఏడు మండలాల్లోని కబరిస్తాన్ల ప్రహరీ, ఈద్గాలకు ప్రహరీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేతో మాట్లాడి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నైన్‌పాక మజీదు సదర్ సాబ్ రాహ్మద్ హైదర్ అక్బర్ అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రాపిడ్ సర్వే పరీక్ష

నవతెలంగాణ -తాడ్వాయి

గత సంవత్సర కాలంలో కోవిడ్ వల్ల పాఠశాలలు మూతపడడంతో విద్యార్థులు పాఠశాలలకు రాకుండా విద్యకు దూరంగా ఇంటి వద్దనే ఉండిపోయారు. అలాంటి 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు బుధవారం రాష్ట్ర విద్య పరిశోధన సంస్థ(ఎస్సీఈఆర్టీ) తెలుగు పాఠ్య పుస్తక రచయిత చక్రవర్తుల శ్రీనివాస్ కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు రాపిడ్ సర్వే టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు రాతపూర్వకంగా, మౌఖికంగా పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల అన్ని విషయాల లోపల సామర్థ్యాలను తెలుసుకున్నారు. తెలుగు ఉపాధ్యాయ తరగతి గదుల పరిశీలన, ప్రధానోపాధ్యాయులు వృత్తిపరమైన అనుభవం విద్యార్థులతో చర్చించి అభిప్రాయ సేకరణ మొదలైన విషయాలను చర్చించారు. కాగా 10 తరగతి ప్రీ ఫైనల్ 2 పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఎండి జాఫర్ అలీ, ఉపాధ్యాయులు పిడి మదన్మోహన్, టీచర్ జీవన్‌లాల్, తెలుగు ఉపాధ్యాయులు పద్మాజా, సంధ్యారాణి, ఎస్ఎంసీ చైర్మన్ ఎర్రోజు సత్యనారాయణ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్ట్ యువర్ ఎస్పీ 'ఏ కంప్లైంట్ బాక్స్'

- జిల్లా ఎస్పీ గాష్ ఆలం

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలోని ప్రతి పౌరుని చట్టబద్ధమైన హక్కును కాపాడడం కోసం, పోలీస్ చట్టం పరిధిలోని హక్కులకు విఘాతం కలిగినప్పుడు వాటిని కాపాడడం కోసం, ప్రజల, పోలీస్ సిబ్బంది సమస్యలను తెలుసుకొని దానిని తీర్చడం కోసం ఏర్పాటు చేసిందే 'పోస్ట్ యువర్ ఎస్పి 'ఏ కంప్లైంట్ బాక్స్' అని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. బుధవారం పోస్ట్ యువర్ ఎస్పీ ఏ కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ స్వయంగా చేరువయ్యే ఉద్దేశంతో, ప్రజల, పోలీస్ సిబ్బంది కష్టాలను బాధలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం కోసం ఈ ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశామన్నారు. ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు ఎస్పీ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులను ప్రత్యక్షంగా పరిశీలిస్తు వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతున్నామన్నారు. ఎస్పీ అందుబాటులో లేని సమయాలలో కూడా ప్రజలు, పోలీస్ సిబ్బంది నేరుగా కంప్లైంట్ బాక్స్ లో ఫిర్యాదు పత్రాలను వేస్తే పరిష్కరిస్తామన్నారు. పోలీస్ అధికారులు ఎవరైనా లంచం అడిగినా, ఇతర వేధింపులకు పాల్పడినా కార్యాలయంలో ఎస్పీని నేరుగా సంప్రదించవచ్చునని అన్నారు. అలాంటి సిబ్బంది అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ ఫిర్యాదులను రాసి జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ (ములుగు పోలీసు స్టేషన్ వెనకాల)లో గాని, జిల్లా ఎస్పీ కార్యాలయం (పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా)ఆవరణలో ఉన్న ఫిర్యాదుల పెట్టెలో గాని ఫిర్యాదులను వేయవచ్చు అన్నారు. వాటిని స్వయంగా ఎస్పీ పరిశీలిస్తారని, ఫిర్యాదుదారుని వ్యక్తిగత, ఇతర వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు.

ఏజెన్సీలో జడ్పీ వైస్‌చైర్మెన్ నాగజ్యోతి విస్తృత పర్యటన

నవతెలంగాణ -తాడ్వాయి



తాడ్వాయి మండల ఏజెన్సీ గ్రామాలలో బుధవారం ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లన్న ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. మొదట వెంగలాపూర్ చేరుకుని ఎంజీఎన్ ఆర్ఇజీఎస్‌లో మంజూరైన ఐదు లక్షల సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెల్లం పుల్లయ్య తల్లి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం నార్లాపూర్ చేరుకొని సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. అనంతరం కాల్వపల్లి చేరుకొని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీపీఎస్ పాఠశాలలో కొన్ని రోజుల నుండి ఉపాధ్యాయుడు పాఠశాలకు రావడంలేదని విద్యార్థులు తెలియజేయడంతో స్పందించిన వైస్ చైర్మన్ నాగజ్యోతి చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్ కృష్ణాదిత్యకు సమస్యను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ వెంటనే స్పందించి విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కన్నెపల్లి చేరుకొని సార్లమ్మ పూజారి కాక రంజిత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లన్న, ఉపాధ్యక్షులు చల్ల రజనీకాంత్ రెడ్డి, మండలం నాయకులు నాగమ్మ, ఎట్టి జగదీష్, సమ్మయ్య, పురుషోత్తం, నరేష్, దుర్గయ్య, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షిరామ్ 89వ జయంతి వేడుకలు





నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో మాన్యవర్ కాన్షిరాం 89వ జయంతి వేడుకలను బీఎస్పీ మండలం అధ్యక్షులు చాగంటి రమేష్, కార్యదర్శి నన్ను శ్రీకాంత్ అధ్వర్యంలో బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్‌కుమార్, జిల్లా ఇంచార్జి మైస సతీశ్ హాజరై మాట్లాడారు. దేశంలో 90 శాతం ఉన్న బహుజనుల రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యం అన్నారు. మేమెంతో మాకు అంత వాటా అని బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరామ్ అన్నారని తెలిపారు. కాన్షిరామ్ పులే, సాహు జి మహారాజ్, పెరియార్, నారాయణ గురు, అంబెడ్కర్ ల ఆశయ సాధనకు బీఎస్పీని 1984 స్థాపించారనీ అన్నారు. అంబేద్కర్ అనంతరం బహుజనులను రాజ్యాధికారంలో నిలిపిన మహనీయులు కన్షిరామ్ అన్నారు. 90 శాతం మంది ప్రజలు రాజ్యాధికారం కోసం బీఎస్పీ అధ్వర్యంలో తెలంగాణలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో ముందుకు పోవాలి అన్నారు. నేడు కన్షిరాం మార్గంలో కుమారి మాయావతి నాయకత్వంలో బీఎస్పీ దేశ రాజ్యాంగ రక్షణకు పోరాడుతుందని తెలిపారు. అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి సలీమ్, అసెంబ్లీ నాయకులు బల్రి దేవేందర్, ఎంప్లాయ్ నాయకులు జయకర్, ఐలయ్య, రాజేందర్, రాధ, రమ తదితరులు పాల్గొన్నారు.

కాటారం : రాజకీయాలు చరిత్ర మార్చి, అసాధ్యమైన బహుజన రాజ్యాధికారాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నిలబెట్టిన ఘనుడు మాన్యవీర్ కాన్సిరాం అని మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్ అన్నారు. కాటారం అంబేద్కర్ కూడలిలో బుధవారం కాన్సీరాం జయంతి వేడుకలను నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్న బీఎస్పీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ప్రలోభాలకు లోనవకుండా వారి ఓటు వారే సరైన నాయకుడు ఎన్నుకోవాలన్నారు. కాన్షిరాం స్ఫూర్తితో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాన్ని సాధిస్తామని తెలిపారు. డీఎస్పీ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బొడ్డు రాజ్ కుమార్, కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, కలుగురి వెంకట్, ఎండి అహ్మద్ ఖాన్, రామగిరి రాజు, బీరెల్లి మహేష్, పురుషోత్తం, పోచయ్య, రవి తదితరులు పాల్గొన్నారు..

కాన్షీరామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : డీఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

జ్ఞాన వారసుడు రాజకీయ మాంత్రికుడు, తత్వ వేత్త, మాన్యశ్రీ కాన్షీరామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ పిలుపునిచ్చారు. కాన్సిరాం 89వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న 10,000కిమీ స్వరాజ్య పాదయాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సంద ర్భంగా హైదరాబాదులో కాన్సీరామ్ 89 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరయ్యారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలోదళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు దొమ్మటి రవీందర్, జగన్, కిరణ్, సాంబయ్య మండల నాయ కులు ఓంకార్, రంజిత్, గణేష్ మహారాజ్, దశరథం, వంశీ, సుధాకర్, తదితరులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

భర్త అనుమానం, అత్తమామల వేధింపులతో అటవీప్రాంతంలో ఓ చెట్టుకు వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొయ్యూర్ పోలీసుల కథనం ప్రకారం కొయ్యూర్ గ్రామ పరిధి పీవీనగర్‌కు చెందిన గుంటి శిరీష(21) ఇంటి నుంచి వెళ్లి కనిపించడం లేదని ఆమె భర్త గుంటి రవికుమార్ ఈ నెల 12న ఫిర్యాదు చేయగా ఈనెల 14న మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బుధవారం ఉదయం పివి నగర్ చుట్టు పక్కల వాసన రావడంతో గ్రామస్తులు పోలీసులకు తెలిపారు. అటవీలో పరిశీలస్తున్న క్రమంలో నాగులమ్మ అటవీ ప్రాంతంలో శిరీష తన సున్నితో చెట్టుకు ఉరి వేసుకొని శవమై కనిపించింది. మృతురాలి సోదరుడు పెద్ది గంగరాజు ఫిర్యాదు మేరకు భర్త,అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ తెలిపారు.



గొత్తికోయగూడెంలో పోలీసుల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో బుధవారం సిఐ కిరణ్, పలిమెల ఎస్ఐ అరుణ్ స్పెషల్ పార్టీ ఎస్ఐ సంతోష్, స్పెషల్ పార్టీ, సీఆర్పీఎఫ్ బృందాలతో కలిసి ముకునూరు గొత్తికోయగూడెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి గ్రామంలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారు మాట్లాడారు. తీవ్రవాద, మావోయిస్టుల అకృత్యాల గురించి వివరించారు. సంఘ విద్రోహులకు ఎలాంటి సహాయం చేయొద్దని, అనుమానితులు ఎవరు కంపించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలకు చదువు చెప్పించి మంచి భవిష్యత్తు కల్పించాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అడవిని నాశనం చేయకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణులు ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రిలో చెకప్ చేసుకుంటూ మందులు వాడాలని సూచించారు.



మంత్రి హరీష్‌రావును కలిసిన చల్లా

నవతెలంగాణ-మల్హర్‌రావు

చెన్నూరు నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి, పలు అభివృద్ధి పనుల కార్యక్రమాల ప్రారంభించడానికి విచ్చేసిన తెలంగాణ ఆర్థిక, వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ బాల్క సుమన్‌లను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఆయన వెంట తెలంగాణ వెంకటేశ్వర్ రావు, కొండా రాము, ప్రశాంత్, రాజేష్ ఉన్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షల సిసి రోడ్డు అభివృద్ధి పనులను బుధవారం సర్పంచ్ జనగామ స్వరూప బాపు, కాంగ్రెస్ పార్టీ మత్సశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనులు చేపట్టిన గుత్తేదారు పనుల్లో నాణ్యత, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ప్రజలు పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

దృష్టిలోపం ఉన్న వికలాంగులు సదరం సర్టిఫికెట్ కోసం మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో అరుంధతి తెలిపారు. ఈనెల 18న వంద పడకల ఆసుపత్రిలో దృష్టి లోపం ఉన్న వారి కోసం సదరం క్యాంపును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్న వారు సదరం క్యాంపుకు హాజరు కావాలన్నారు



క్రమశిక్షణతోనే మంచి మార్కులు : ఏఎంఓ

నవతెలంగాణ-వెంకటాపురం

విద్యార్థులు 10వ తరగతిలో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించడం కష్టమేమి కాదని ఏఎంఓ సుదర్శన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని అలుబాక జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి ప్రీ ఫైనల్-2 పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అంద జేశారు. అనంతరం మండలంలోని ఎదిరా, రామచంద్రపురం, తిప్పాపురం, కోతగుంపు, సూరవీడు గ్రామాల్లోని ఉన్నత పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో రికార్డులు, ఎఫ్ఎల్ ఎన్ రిజిస్టర్ లు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు, సీఆర్పీలు రాజారావు, సూర్యనారాయణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



వినియోగదారుల అవగాహన చైతన్య కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో బుదవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ అవగాహనా చైతన్య కరపత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. స్వచ్ఛమైన ఇంధన వనరుల పరివర్తన అను అంశంపై ఇంటర్నేషనల్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ రూపొందించిన విషయాలను కరపత్రంలో పొందుపరచారు. పారిశ్రామిక విప్లవానంతరం పారిశ్రామిక అవసరాలకు వినియోగించే విద్యుత్తు ఉత్పత్తికై నేలబొగ్గు, చమురు, డీజిల్, పెట్రోల్ మొదలగు వాటిని మండించడం వల్ల వెలువడే కర్బన ఉద్గారాలు సుమారు 1500 సంవత్సరాల వరకు వాతావరణంలో సజీవంగా ఉండడం మూలాన వాతావరణం వేడెక్కి గ్లోబల్ వార్మింగ్ కు దారి తీసి వాతావరణ సమతుల్యత దెబ్బతిని విపరీత పరిణామాలు కలుగుతున్నాయన్నారు. ప్రపంచ వినియోగదారుల సంస్థ పర్యావరణానికి ఏ మాత్రం హాని కలిగించని ఇంధన వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే సంకల్పంతో ఒక చైతన్య పూరిత సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి తాడూరు అరవింద రెడ్డి, మేనేజర్ పెరుమాండ్ల రాములు, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య, కార్యవర్గ సభ్యులు సి.హెచ్ రాజు, గోరంట్ల ఓంకార్, పులి ప్రకాష్, మేర్గు రమేష్, ఠాగూర్ సురేందర్ సింగ్, ఇప్పలపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ, పాఠశాలను ఎంపీడీవో తనిఖీ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం పరిధిలోని ఆదివారం పేట, పరికిపల్లి, వీరాపూర్‌లో బుధవారం అంగన్వాడి పాఠశాలలను ఎంపీడీవో శంకర్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను, గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని, సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు బోధించాలని ఆటపాటలతో ఆడించవలనని తెలిపారు. ఎంపీడీవో శంకర్ నాయక్ వెంట ఏపీవో వెంకన్న, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు



ఎంపీపీ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గోపాల పూర్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి సెంటర్‌ను ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులను కల్పన గురించి సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్ మరమ్మత్తులకు రెండు లక్షల కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలలో ఆరు నెలలుగా మధ్యాహ్న భోజనం అందివ్వడం లేదని విద్యార్థులు తెలుపగా జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల సమాజంలో క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరాలని అవగాహన కల్పించారు. ఎంపీపీ సమ్మయ్య వెంట పంచాయతీరాజ్ అశోక్, హెచ్ఎం తిరుపతి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీలత తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ, వరంగల్
గురువారం 16 మార్చి 2023







మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మనఊరు-మనబడి మరమ్మతు పనులు ఈనెలాఖరులోగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల పనులను ముల్కనూర్ పల్లె ప్రకృతి వనం పనులను బుధవారం పరిశీలించారు ఎంపీడీఓ, ఎంపీఓ రోజువారీగా అభివృద్ధి పనులను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, రమేష్, జెడ్పీటీసీ వంగ రవి, ఎంపీడీవో భాస్కర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మాన్యవర్ కాన్షిరాం జయంతి వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తిలో బీఎస్పీ ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్షిరాం 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు చాతళ్ల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై కాన్షిరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచి కాన్షిరాం సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ రఘు, సౌరం నాగరాజు, కొయ్యడ అభిషేక్ పాల్, సౌరం ప్రసన్నకుమార్, కొయ్యడ నాగరాజు, సౌరవ్ నితిన్, విష్ణు, రఘు, వినోద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ జిల్లా గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న'కంటి వెలుగు శిబిరాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం వైద్య సిబ్బందిని కంటివెలుగు శిబిరంద్వారా ఎంతమంది ప్రజలు సేవలు తీసుకున్నారని రికార్డులను పరిశీలించిఅధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటివెలుగు శిబిరం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతీఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుందని కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కంటిపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. శిబిర నిర్వహణలో ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించి ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు,స్థానిక వైద్యాధికారి డాక్టర్ మాధవి లత,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, కంటి వెలుగు శిబిరంలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఖానాపురం : మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న ఆశావర్కర్లను, డాక్టర్లను రోజువారి వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని అన్నారు. శిబిరానికి వచ్చే ప్రజలకు కనీస వసతులు ఏర్పాటు చేసి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, సర్పంచ్ బూష రమాఅశోక్, మెడికల్ ఆఫీసర్ భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర విజయవంతానికి శిక్షణ శిబిరాలు

ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలో పెట్రేగిపోతున్న బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే జన చైతన్య యాత్రను విజయవంతం చేసేందుకు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటుచేశామని పీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ పేర్కొన్నారు. మార్చి 17న సీపీఎం జనచైతన్య యాత్ర ప్రారంభం కాబోతున్న సందర్భంగా రాష్ట్రస్థాయి కళారూపాల శిక్షణ శిబిరాలు జన్ను లావణ్య అధ్యక్షతన బుధవారం ఏసి రెడ్డి నగర్ రఘునాథ భవన్లో ప్రారంభం అయ్యాయి. ప్రజానాట్య మండలి జెండా ఆవిష్కరణను రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ చేతుల మీదుగా జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ప్రజల్లో చిచ్చుపెట్టి అధికారంలోకి వచ్చిన బీజేపీ మతోన్మాదం పెట్రెగి పోతుందని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఒకే భాష పేరుతో ఒకే సంస్కృతి అంటూ ప్రజలపై రుద్దాలని చూస్తుందని, బీజేపీ ప్రభుత్వం వచ్చాక ప్రజల్లో చైతన్యం కలిగించే కవులు కళారూపాలు, ప్రశ్నించే వారిపై దాడులు పెరిగాయని రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని పెంచే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. లౌకికతత్వం అనేది ఉండకూడదని బిజెపి అంటుందని వీటన్నిపై ప్రజా కళాకారులు బీజేపీ విధానాలను రూపాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగయ్య, నాయకురాలు రత్నమాల, వరంగల్ పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య పాల్గొన్నారు.

అధ్యాపకుల నియామకాలు అడ్డుకుంటున్న గవర్నర్

మాజీ ఎంపీ సీతారాంనాయక్



నవతెలంగాణ-హనుమకొండ

విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకాలను రాష్ట్ర గవర్నర్ తమిళ సై అడ్డుకుంటుందని మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఆరోపించారు. బుధవారం ఆయన వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దేశవ్యాప్త విశ్వవిద్యాలయాల్లో ఉన్న అధ్యాపకుల నియామకాల నిబంధనలను మార్చి డిపార్ట్‌మెంటుల వారిగా రిజర్వేషన్ పెట్టాలని సూచించారని దీన్ని అలహాబాద్ హైకోర్టు 2018లో సమర్థించిందన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా దేశం వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఆందోళన జరగడంతో భారత పార్లమెంట్ ఆర్డినెన్స్ ద్వారా 2019లో గతంలో ఉన్నవిధానాన్ని పాటించాలని ఆదేశించారు. ఈ ఆర్డినెన్స్ ప్రకారం గ్రూప్ ఎ ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, కామర్స్, గ్రూప్ బి ఆల్ సైన్సెస్ , గ్రూప్ సీ ఇంజనీరింగ్ పద్ధతిలోనే నిర్వహించాలని సూచించారు. కానీ ఇప్పటివరకు జరగకపోవడానికి కారణాలు కరోనాఒకకారణం విశ్వవిద్యాలయాలు నియామకాలు పారదర్శకంగా త్వరితగతిన జరగడానికి కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ విధానములో నియామకాలు జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్ పాస్ చేసి గవర్నర్‌కు పంపినా దానిని ఇంతవరకు ఆమోదించలేదని అన్నారు.

మహిళ సాధికారత దిశగా అడుగులు : పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

మహిళా సాధికారత దిశగా అడుగులు వేయడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవంలో పలు క్రీడల్లో పాల్గొన్న 870 మంది మహిళలకు బుధవారం కాన్ఫరెన్స్ హాల్లో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యే మహిళలు క్రీడల్లో సత్తా చాడటం అభినందనీయమన్నారు. అవకాశం ఇస్తే మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతారనడానికి ఈ క్రీడలు రుజువు చేశాయన్నారు.మహిళలు సామాజిక సేవలో కూడ ముందుండాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెలన్నీ అభివృద్ధిపథంలో తీసుకెళ్తున్నామన్నారు. స్త్రీ శక్తిని పెంపొందించేందుకు కషి చేస్తామన్నారు. ప్రతీ గ్రామంలో మహిళా సమైక్య నూతన భవనాల నిర్మాణం చేపట్టేందుకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందన్నారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ మోతె కళావతి పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ కోమాండ్ల జయ గోపాల్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఏపీఎం మహేందర్, మండల సమాఖ్య సంఘాలు, క్లస్టర్ బాధ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



వేడి గాలులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతున్నందున వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు.వేడి గాలులపై గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడిగాల్పుల నుండి ప్రజలు రక్షణ పొందడానికి జాగ్రతలు పాటించేలా వడదెబ్బ లక్షణాలపై ప్రజలకు అవగాహన కలిగించేలా గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలతో కూడా చర్చించి మరికొన్ని చలివేంద్రాల ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. అత్యవసరమైతే గాని ప్రజలు ఎవ్వరు బయటకు రావద్దని తెలిపారు. మధ్యాహ్నం 12 నుండి 3.30 వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు కాటన్‌దుస్తులనే వాడాలని, ముఖానికి మాస్క్ వేసుకోవాలని, నల్లని దుస్తులు వాడకూడదని స్పష్టం చేసారు. వీలున్నంతవరకు కొబ్బరి నీళ్ళ, ఒఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. వడదెబ్బకుగురైన వారి కోసం పిహెచ్‌సిల్లో ప్రాథమిక చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వేసవిలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా అన్నిచర్యలు తీసుకోవాన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే చెవులకు వడ గాలి తగలకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో తగిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, ఆర్ డీ వో వాసు చంద్ర, డీఆర్‌డీఎ పిడి శ్రీనివాస్ కుమార్ ,డిఎంహెచ్‌వో సాంబశివరావు, డీపీవో జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సీపీఎం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గుడిసెలు వేసుకుని జీవనంసాగిస్తున్న పేదలందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ల చక్రపాణి, రైతు సంఘం కార్యదర్శి ఎం చుక్కయ్యలు పిలుపునిచ్చారు. హనుమకొండ రామ్‌నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో సీపీఎం హనుమకొండ వెస్ట్‌మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న అధ్యక్షతన బుధ వారం జరిగిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ ఈనెల 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ మతోన్మాదాన్ని ప్రజలు వ్యతిరేకించాలని, గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు అందించాలి సామాజిక సమస్యలు పూర్తిగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కుక్కముడి రవీందర్, వల్లపు రాజు, బొట్ల స్వామిదాస్, వల్లపు లింగమూర్తి, భూ పోరాట కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు ఏజీ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : ఈనెల 17న వరంగల్ జిల్లాలో సిపిఎం నిర్వహించే జనచైతన్య ప్రచార రథ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న కోరారు మండలంలోని సాయిరెడ్డిపల్లి, పత్తిపాక, రెడ్లవాడ, తండాల్లో జనచైతన్య కరపత్రాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ నగరంలోని అజన్ జాహిమిల్‌గ్రౌండ్ లో జరిగే జన చైతన్య యాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వెంకన్న కోరారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : నగర మేయర్



నవతెలంగాణ-వరంగల్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బల్దియ మేయర్ గుండు సుధారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని జిల్లాస్థాయి మహిళ, శిశుసంక్షేమ శాఖ తరపున ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ కొత్తవాడ, పద్మశాలి భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులం దరూ జ్యోతి ప్రజ్వలన చేసారు. అంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళలలో అనంతశక్తి దాగిఉందని స్త్రీశిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఇతర సమన్వయ శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా అభివద్ధి పథంలో నడిపించాలని అన్నారు. వరంగల్ నగరమేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను వినియోగించుకొని సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో వివిధ క్రీడా పోటీలలో గెలుపొం దిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం, స్థానిక కార్పొరేటర్ ఆడెపుస్వప్నవరంగల్, హనంకొండ జిల్లా సంక్షేమశాఖ అధికారులు శారద, సబిత పాల్గొన్నారు.

జనంచూపు జనచైతన్య యాత్ర వైపు.. : సాగర్



నవతెలంగాణ-మట్టెవాడ

పోరాటాలకు పోరుగడ్డ ఓరుగల్లు, పోరాటాలకు రాజధాని ఖిల్లా, కిలా వరంగల్, అదేనేలపై అవే పోరాటాల స్ఫూర్తితో ఖిలా వరంగల్ మండలం రంగసాయిపేట సీపీఎం కమిటి ఆధ్వర్యంలో పేదలు కొనసాగించిన భూ పోరాటాలు యావత్ రాష్ట్రాన్ని ఆకర్షించాయి. భూ పోరాటాలకు ముందుండి నడిపిస్తూ సీపీఎం పార్టీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య సూచనలతో ఈనెల 17వ తేదీన సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అజం జహి మిల్ గ్రౌండ్లో జన చైతన్యయాత్ర విజయవంతానికి రంగసాయిపేట కమిటీ చేస్తున్న సమాయత్తంపై సీపీఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్‌తో 'నవ తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవ తెలంగాణ : సీపీఎం పార్టీ తలపెట్టే జనచైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశం ఏమిటీ?

సాగర్ : కేంద్రంలోని బిజెపి కార్పొరేట్ అనుకూల ,ప్రజా వ్యతిరేక, మతోన్మాద మనువాద విధానాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకు వెళ్లేందుకు సిపిఐఎం కేంద్ర, రాష్ట్ర నాయకులు పోరుగల్లు అయినా ఓరుగల్లు నగరాన్ని వేదికగా చేసుకొని జనచైతన్య యాత్రను యిక్కడ ప్రారంభిస్తున్నారు. జన చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశం ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్రంలోని బిజెపి చేస్తున్న దగను ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం నింపి బిజెపిని తరిమి కొట్టడమే..

నవ తెలంగాణ : చైతన్యయాత్ర విజయవంతనికి రంగసాయిపేట కమిటీ చర్యలు ఏంటి?

సాగర్ : సిపిఎం పార్టీ ఆదేశాల మేరకు మిల్ గ్రౌండ్లో జరిగే జన చైతన్య యాత్ర విజయవంతనికి రంగ సాయి పేట కమిటీ ఆధ్వర్యంలోని అన్ని శాఖల కమిటీ సభ్యుల తో సమావేశాన్ని కొనసాగిస్తున్నాం, గోడ పత్రికలు, కరపత్రాలు, ప్రచార రథాలు, ప్రజలతో సదస్సులు నిర్వహిస్తూ బహిరంగ సభకు వచ్చేలా సమయత్త పరుస్తూ ముందుకు పోతున్నాం.

నవ తెలంగాణ : 17న జరిగే సభ కోసం ఎలా సమాయత్తం అవుతున్నారు?

సాగర్: రంగసాయిపేటలోని ప్రధాన కూడళ్ల తో పాటు భూ పోరాట కేంద్రాలలో సిపిఎం పార్టీ జెండాలతో ఎరుపు వర్ణాన్ని తలపించేలా తోరణాలను కట్టిస్తున్నాం. సుమారుగా 10వేల మందితో ఆర్టీవో జంక్షన్ నుండి జన చైతన్య యాత్ర ప్రారంభ బహిరంగ సభ ప్రాంతం అయినా ఆజం జాహి మిల్ గ్రౌండ్ వరకు ప్రజలతో కలిసి భారీ పాదయాత్రను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

నవ తెలంగాణ : సభలో ఎవరు పాల్గొంటారు ?

సాగర్ : జన చైతన్య యాత్రలో ప్రారంభ బహిరంగ సభలో సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాంఏచూరితో పాటు పోలీస్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు, విజయ రాఘవన్, కార్యదర్శి తమ్మినేని వీరభద్రం లు ముఖ్య అతిథులతో పాటు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొంటారు.

నవతెలంగాణ : రంగసాయిపేటలో ఏరియాలో సీపీఐ ఎం పార్టీపై ప్రజల్లో ఉన్న ఆదరణ?

సాగర్ : రంగసాయిపేట ఏరియాలో పేదప్రజలు సిపిఎం పార్టీ వైపు వస్తున్నారని పేదల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని బలంగా నమ్ముతున్నారని నగరంలో వేల మందికి గూడును కల్పించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉంది. తొమ్మిదేళ్లుగా గూడు కోసం చూసిన పేదలు పార్టీ ఇచ్చిన భూ పోరాటంలో పాల్గొని వేల సంఖ్యలో గుడిసెలు వేసుకొని జీవిస్తుండడంతో పార్టీపై ప్రజల్లో నమ్మకం ఏర్పడింది, భూ పోరాటాలతో పాటు ఉపాధి అసంఘటిత కార్మికులు అంగన్వాడి కార్మికుల సమస్యలపై నలుపెరకుండా పోరాడుతున్నాం, దాంతో ప్రజలు సిపిఎం పార్టీ వైపు చూస్తున్నారు.

నవ తెలంగాణ : సభ విజయవంతనికి మీరు ఇచ్చే సందేశం.

సాగర్ : కార్పొరేట్ల కోసం పనిచేస్తూ పేద ప్రజలను దోచుకునేలా చర్యలు చేస్తూ దేశ ప్రజలను పీడిస్తూ సంక్షేమాలను సబ్సిడీలను క్రమంగా తొలగిస్తూ ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగాన్ని పెంచి ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసి, విద్య, వైద్యన్నీ భారం చేసి పేదల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మతతత్వ విధానాలను ఎండగట్టే జన చైతన్య యాత్ర కు జిల్లాలోని ప్రజలు వేలాదిగా తరలి వచ్చి ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐఎం అగ్ర నాయకులు అందించే విలువైన సందేశాలను ఆలకించి చైతన్యం తెచ్చుకోవాలని కోరుతున్నా...

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే జనచైతన్య యాత్ర



నవతెలంగాణ-మట్టెవాడ

బిజెపి మతోన్మాద విధానాలను ఎండగడుతూ ప్రజా సంక్షేమ మత సామరస్యం ప్రజా స్వామ్యం సామాజిక న్యాయం కోసం పోరాడేం దుకు సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఓరుగల్లు నగ రంలో నిర్వహిస్తున్న ప్రారంభ బహి రంగసభ జన చైతన్యయాత్రకు వేలా దిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం గంగసా యిపేట ఏ రియా కమిటీసభ్యులు ధర్మారపు సాంబమూర్తి పిలుపునిచ్చారు. ఈనెల 17న ఆజంజాహిమిల్లు గ్రౌండ్లోజరిగే జన చైతన్యయాత్రకు సంబంధించిన పోస్టర్ ను సిపిఐఎం ఏరియా కమిటీ సభ్యులతో కలిసి బుధవారం బెస్తం చెరువు భూ పోరాట కేంద్రం వద్ద ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు కట్టబె డుతూ ప్రజలపై భారాలను మోపుతుందని 23 కోట్ల మందిని పేదలను చేశారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా రోడ్ల పై తిరిగేలా చేశారని ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జిఎస్టి విధించి ప్రజలను దోచు కున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ ఇతర పార్టీ నాయకులపై దాడులుచేయిస్తున్నారని మతోన్మాద విధానాలతో మతసామరస్యా నికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన చేశారు. సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కి ప్రజలపై సారి చేస్తున్న బిజెపి విధానా లపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకే జనచైతన్య యాత్ర జరుగుతుందని కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు మాలోత్ ప్రత్యూష, మన్నూరు జ్యోతి, శాఖ కార్యదర్శులు ఉసిల్ల దీప, కేశబోయిన రాజు, బొక్క చిరంజీవి, వడ్లకొండ జ్యోతి, తాటిపాముల ఉదయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్రీదేవసేన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని డైరెక్టర్‌ఆఫ్‌స్కూల్ఎడ్యుకేషన్ శ్రీదేవసేన అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా పెండ్లి త్రివేణిరెడ్డి, పొన్నాల సంయుక్త, కన్నా పరశురాములు ఆధ్వర్యంలో మహిళాదినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీదేవసేనను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీదేవసేన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పురుషులతోపాటు మహిళలకు అన్ని సమాన హక్కులు కలిగి ఉండాలన్నారు. మహిళలంటే కేవలం వంటగదిలో కాకుండా ఒక రాణి రుద్రమ్మదేవిలాగా పోరాడాలి ఏరంగంలోనైనా మహిళలు ముందుండాలి అన్నారు. లయన్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా గవ ర్నర్ కన్నా లక్ష్మీనారాయణ, సోషల్ ఆక్టివిస్ట్ కె.అనితారెడ్డి, లయన్స్ ఎన్.వెంకటేశ్వరావు, కె.వెంకటిరెడ్డి, పి.శ్రీనివాసరావు, కె. నివేదితరెడ్డి, ఎం.అరుణరెడ్డి, టి.శారద మహిళలు పాల్గొన్నారు.

డ్రైనేజీలో వ్యర్థాల తొలగింపుకు చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

డ్రైనేజీలో వ్యర్థాల తొలగింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి సానిటరీ ఇన్స్‌పెక్టర్‌లను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ చాంబర్‌లో సానిటరీ ఇన్స్‌స్పెక్టర్‌తో శానిటేషన్ సంబంధ అంశాలపై మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగుసూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపించే లోపు నగరంలోని 66 డివిజన్ల వ్యాప్తంగా డ్రైనేజీలో ఉన్న సిల్ట్ తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలని, అంతర్గత డ్రైన్స్ లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడానికి గ్యాంగ్ వర్క్ లను ఏర్పాటు చేసి తొలగింపు చేపట్టాలని రాబోవువర్షాకాలంలో ముంపునకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్స్ సంబంధవసూళ్ల లక్ష్యాలను నిర్దిష్ట కాలంలో చేరుకోవాలని ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసు కుని ముందుకెళ్లాలని, ఇందుకు సమాంతరంగా ప్రతి గడపనుండి తడి,పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. సమావేశంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్‌వైజర్‌లు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలేని పనులపై రైతుల ఆగ్రహం

రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న అన్నదాతలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామం నుండి చౌటపల్లి గ్రామానికి వెళ్లడానికి గాను చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణపనుల్లో నాణ్యతలేదని కేవలం ఇంచుమందం మాత్రమే బీటీ వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పోసిన నాలుగురోజులకే బీటీమొత్తం పెచ్చులు ఊడిపోయేలా ఉందని, పనులు చేసి ఏం లాభమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి వెంటనే సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు చేసేలా పర్యవేక్షించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సూరినేని సంపత్ రావు, ఇరుకుపాపారావు, కొమురయ్య, పుల్లారావు, రాములు, యాదగిరి, సాంబయ్య, ఐలయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీవీ రామన్ సైన్స్‌క్లబ్ ఏర్పాటు



నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి, శాస్త్రీయ నైపుణ్యాలు అలవర్చుకోవా లని హెచ్ఎం కె.ఫ్లోరెన్స్ అన్నారు. మండల పరిధి లోని ఉప్పరపల్లి ఉన్నత పాఠ శాలలో బుధవారం సివిరామన్ సైన్స్‌క్లబ్ స్థాపించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ అందరికీ విజ్ఞానం అనే నినాదంతో ఈ క్లబ్ విద్యార్థులకు సైన్స్‌లో వినూ త్న ఆలోచనలను తీసుకురావడానికి ఒకవేదికలా ఉంటుందన్నారు. సైన్స్ క్లబ్ ప్రారంభం కార్యక్రమంలో రూ.10వేల విలువైన సామాగ్రిని సైన్స్‌క్లబ్‌కు హెచ్ఎం ఫ్లోరెన్స్అందజేశారు. బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు జన్నపురెడ్డి ఉమా రాణి మాట్లాడుతూవిద్యార్థుల్లో సైన్స్ సబ్జెక్టుపై ఆసక్తిని పెంపొందించడం, శాస్త్రీ య దక్పథాన్ని, పరిశోధనా దక్పథాన్ని పెంపొందించడం,పరిశుభ్రమైన, ఆరోగ్యకర మైన వాతావరణం గురించి, వక్షజాలం మరియు జంతుజాలం,సంరక్షణ గురించి అవ గాహన కల్పించడం క్లబ్ ఏర్పాటు ప్రధాన లక్ష్యమని అన్నారు. సైన్స్ క్లబ్ అధ్యక్షు లుగా హెచ్ఎం కె.ఫ్లోరెన్స్, కన్వీనర్ గా జె.ఉమారాణి, కో-కన్వీనర్‌గా పి. బాలా జీరావు, ఫిజికల్ సైన్స్ ఇన్చార్జిగా సిహెచ్ మాధవి, బయలాజికల్ సైన్స్ ఇన్చార్జిగా జి.సుందర్, క్లబ్ సభ్యులుగా విద్యార్థులు భార్గవి, కీర్తి ప్రసన్న, సిద్ధార్థ, ప్రభాస్, సాత్విక్, ఆకాష్, స్పందన, శ్రీజలను ఎన్నుకున్నారు.





కస్తూర్బా గాంధీ విద్యాలయానికి జిరాక్స్ మిషన్ వితరణ



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని బాణాల పుష్ప తల్లిదండ్రులు ఎల్లయ్య శైలజ బుధవారం పాఠశాలకు వెళ్లి జిరాక్స్ మిషను అందించారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు కూడా తమ వంతుగా ప్రిన్సిపాల్ లలిత జిరాక్స్ మిషన్‌కు స్టాండ్, చైరు, శారద, స్రవంతి, స్రవంతి, శిరీష, లలిత తమవంతుగా పాఠశాలలో కావాల్సిన వస్తువులను అందించారు. ఎస్ఎం వనిత గ్రైండర్‌ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిలు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన జనగామ మార్కెట్ డైరెక్టర్లు



నవతెలంగాణ-లింగాలగణపురం

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మండలంలోని నలుగురికి డైరెక్టర్ గా అవకాశం దక్కింది. గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన గువ్వల రవి, కళ్లెం గ్రామానికి చెందిన బుషి గుంపుల ఆంజనేయులు,సిరిపురం గ్రామానికి చెందిన బస్వాగాని బాలమల్లయ్య, వనపర్తి గ్రామానికి చెందిన సేవెల్లి మధుసూదన్‌లు బుధవారం ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరి వెంట మండల బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి









నవతెలంగాణ-తొర్రూరు

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఈనెల17న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జనచైతన్య యాత్ర గోడపత్రికలు సీపీఐ(ఎం) తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలపైన మరింత ధరల భారాలు మోపుతుందని, కేంద్ర ప్రభుత్వం మోడీ, అమిత్ షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలను కట్టబెడుతూ ఉందన్నారు. ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని నిరుపేదలుగా మార్చారని అన్నారు.దేశమంటే అంబానీ,ఆదానిల సొత్తుగా మోడీ మార్చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి వంట నూనెలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్‌తో సహా నిత్యవసర వస్తువుల ధరలు అడ్డు అదుపు లేకుండా పెంచేస్తుందన్నారు. 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు 1200 రూపాయలకు పెంచిందన్నారు. ఈ ధరల పెరుగుదల వల్ల ఒక శాతం ఉన్న కార్పొరేట్ సంస్థల యజమానుల ఖాతాలలో 40 శాతం సంపద పోగు చేసుకోవడానికి మోడీ ప్రభుత్వం అంబానీ, ఆదాని బడా కార్పోరేట్లకే కొమ్ముకాస్తు, పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని ఆయన దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వ ఆగడాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చి ఎండకట్టెందుకే జనచైతన్య యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జన చైతన్య యాత్ర మార్చి 17న హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రారంభమమై అదే రోజు సాయంత్రం తొర్రూర్ మీదుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో 17న సాయంత్రం ఐదు గంటలకు వేలాది మందితో జరుగు బహిరంగ సభను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి ఎండి యాకూబ్, ధరావత్ పెద్ద వెంకన్న, ధరావత్ కౌసల్య, దేవుల, ధరావత్ యాకన్న, సుమన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బయ్యారం : ఈ నెల 17న మహబూబాబాద్‌కు సీపీఎం జన చైతన్య యాత్ర రానున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో అప్పయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మండ రాజన్న మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా దేశ, రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడం కోసం సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర ఈ నెల 17న ప్రారంభమవుతుందని అదే రోజు సాయంత్రం మన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు వేలాది మందితో జరుగు బహిరంగ సభను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జన చైతన్య యాత్ర పోస్టులను వారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, పెంటయ్య, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

దంతాలపల్లి : బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జన చైతన్య యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఈనెల17న బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యాత్రను జయప్రదం చేయాలని కోరారు.దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల పై దాడి కొనసాగు తుందని మండిపడ్డారు. దేశంలో ఎన్నికల ముందు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని, జీరో అకౌంట్ తీసుకోమని చెప్పి ఇప్పటివరకు అకౌంట్లో ఒక రూపాయి కూడా ఇవ్వకపోగా నోట్ల రద్దు చేసి 500 మందికి పేద ప్రజల ప్రాణాలను బలి తీసుకుందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ సంస్థలు అమ్ముకుంటూ పోతు నిత్యావసరాల ధరలను మాత్రం రోజు రోజు పెంచుకుంటూ పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికి ఒక ఉద్యోగం ఇవ్వకపోగా కరోనాకాలంలో అనేకమంది కుటుంబాల రోడ్డు మీద పడ్డారని ఒక కుటుంబాన్ని ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ఈ నేపథ్యంలోని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయడం కోసం అనేక నిరసన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రంలోని ఈనెల 17వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్రను ప్రారంభించడం జరుగుతుంది ఈ జనచైతన్య యాత్ర 18వ తేదీన సాయంత్రం 6 గంటలకు జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు గునిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, వీరభద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఈనెల17వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జన చైతన్య యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలో స్థానిక విశ్రాంతి భవనంలో చైతన్య యాత్రలో విజయవంతం చేయాలని గోడ పత్రికను ఆవిష్కరించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 17న జరిగే జనచైతన్య యాత్ర విజయవంతం చేయడానికి మండలంలోని గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం జరిగే జన చైతన్య యాత్రను పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు మేధావులు కార్మిక ప్రత్యేక విద్యార్థి యువజన లందరూ పాల్గొని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సిఐటియు మాజీ మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్, కారం రవి, వెంకన్న, సంపత్, కొమురయ్య వెంకన్న, సైదులు, ఐలయ్య, ముత్తి లింగం, యాకయ్య పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మిత్రుని కుటుంబానికి ఫ్రెండ్స్ టీచర్ అసోసియేషన్ తరపున 50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కాచికల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ దర్గాహుస్సేన్, అతని భార్య అజీమా ఇద్దరు భార్యా భర్తలు కలిసి రోడ్డు మీద నడుచుకుంటూ వెళుతుంటే దురదృష్టవశాత్తు వెనకనుండి కారు వచ్చి ఢీకొనగా భర్తకు స్వల్ప గాయాలు కాగా,భార్యకు రెండు కాళ్ళు విరిగి,తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్ళిపోయింది. ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇప్పటికే 40 లక్షలు చికిత్స కోసం ఖర్చు చేయగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఫ్రెండ్స్ టీచర్స్ అసోసియేషన్ మిత్రులు కలసి 50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మిత్రులందరు అజీమా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని సహాయం చేసిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరీదుల వెంకటేశ్వర్లు, ప్రతి నిధులు రాయిపెల్లి యాకయ్య, భాస్కరా చారి, అలువాల అజయ్, పాండవుల వెం కన్న, రంజాన్, సాయి ప్రసాద్, కోట వెంకటేశ్వర్లు, గుర్రం సుమన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్య వైఖరిపై చర్యలు



నవతెలంగాణ-తరిగొప్పుల

అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల పట్ల జాగ్రత్త వహించి టీచర్లు ఆయాలు బాధ్యతగా చూసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ రమాదేవి బుధవారం మండల పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో అన్నారు. గ్రామములో గల మూడు అంగన్వాడి సెంటర్లను ఆకస్మికంగా సందర్శించి పిల్లల ఆహార పదార్థాల తనిఖీ చేసి, పిల్లలు స్నేహపూరితంగా ఉండేటట్టు, ప్రీ స్కూల్ ఆక్టివిటీ పై అవగాహన కల్పించారు. పిల్లల గృహాలను సందర్శించి తల్లిదండ్రులను ఆహార పోషణ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. మూడు అంగన్వాడి సెంటర్లు ఒకే దగ్గర నిర్వహిస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని గ్రామ పరిధిలోని కమ్యూనిటీ హాల్ సరిచేసి అంగన్వాడి సెంటర్‌కు ఇప్పిస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుచ్చిరాజు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

మహిళలు అని రంగాల్లో రాణించాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు వివిధ సమస్యల ఆర్పీలు శానిటేషన్ సిబ్బందితో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించామన్నారు. విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. మహిళలు పోటీ పట్టుదలతో అన్ని రంగాల్లో రాణించి విజయం సాధించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు స్వేచ్ఛ సమానత్వంతో విజయం సాధించాలని, మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గత వారం రోజులుగా పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జీతభత్యాలు సకాలంలో ఇవ్వాలి


హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



నవతెలంగాణ-తొర్రూరు

కరోనా కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య విధులు నిర్వహించిన మున్సిపాల్ పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల డిపార్ట్మెంట్లకు ఏనెల ఆనెల జీతభత్యాలు ఇస్తున్న తరుణంలో కేవలం మున్సిపల్ కార్మికులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి ఐదు నెలల నుంచి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నారని అన్నారు. కార్మికులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నవాళ్లు ఐదు నెలల నుంచి అప్పులు తెచ్చి, ఉన్న వస్తువులు తాకట్టు పెట్టే పరిస్థితి చాలా కుటుంబంలో నెలకొందన్నారు. కార్మికుల కష్టాలు కళ్లకు కట్టినట్లు అవుపిస్తుందని అందుకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. ఈరోజు అన్ని వీధులు పరిశుభ్రంగా ఉంటున్నాయి అంటే దానికి కారణం మున్సిపల్ కార్మికులేనని, అలాంటి కార్మికుల జీతాలు ఆపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కరోనా కష్టకాలంలో ఎన్నో సేవలు చేసినా కార్మికుల జీవితాలు ఈరోజు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ బీకే వీరయ్య, ఖమ్మం జిల్లా మేజర్ చంద్రకాంత్, మహబూబాబాద్ జిల్లా సురేష్, మధు, ఖమ్మం జిల్లా విజయభాస్కర్ రెడ్డి, తిరుమలయ్యపాలెం భానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


వీధి కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడాలి



నవతెలంగాణ-బయ్యారం

వీధి కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుక్కల సమస్య పసి పిల్లలకే కాక, పెద్ద వాళ్ళకి కూడా తీవ్ర సమస్యగా ఏర్పడిందని అన్నారు. ఖమ్మం, రంగారెడ్డి జిల్లా తదితర ప్రాంతాల్లో చిన్నపిల్లల మీద కుక్కల దాడి చేసి ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయా మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలకు జీఓ రిలీజ్ చేసి వీధి కుక్కలు అన్నిటిని చంపించడమా..? లేదా వీటికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, జిల్లా నాయకులు లక్ష్మ నాయక్, చిరంజీవి నాయక్, చంద్రు నాయక్, సేవాలాల్ సేన మహిళా నాయకురాలు చిలికి, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి



నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు బాల్యం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని శ్రీ నలంద పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ అన్నారు. బుధవారం తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ నలంద పాఠశాలలో ఫ్యామిలీ గ్లోరీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ బాల్యం నుండే క్రమశిక్షణతో బంధాలు, బంధుత్వాలను కాపాడుతూ సంప్రదాయబద్ధంగా ఎదుగుతూ సత్ప్రవర్తనతో మెలిగినట్లయితే విద్యను సులభంగా అభ్యసించవచ్చునన్నారు. ఉదయం లేవగానే మొదటగా తల్లిదండ్రులకు నమస్కరించి వారి మాట తూచా తప్పకుండా పాటించాలని, పిల్లల ఎదుగుదలలో ప్రతి తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలను భరిస్తారని, సాంప్రదాయ విలువలను కాపాడుతు ఎదిగిన కొద్ది ఒదిగి ఉంటూ తమ లక్ష్యాలను చేరుకొని, నేటి సమాజంలో తమ వంతు బాధ్యతగా సమాజ సేవలో పాల్గొని మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాటాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని ఆనందభాష్పాలతో వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో చేతన్, రాంకీ, మహేష్, డి.యాకన్న, అశ్విని, శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు నేర్పించాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

దేశీ ప్రోగ్రాం ద్వారా డీలర్లు రైతులకు సాగు ఖర్చులు తగ్గించి మేలైన యాజమాన్య పద్ధతులు నేర్పించాలని, శిక్షణ తీసుకున్న డీలర్ల అందరిని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి చత్రూనాయక్, కేసముద్రం ఎంపీపీ ఓలం చంద్రమోహన్ సూచించారు. బుధవారం కేసముద్రం స్టేషన్ రైతు వేదిక యందు వ్యవసాయ శాఖ, మేనేజ్ సమితి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని 40 మంది ఎరువులు,పురుగుమందుల డీలర్లకు దేశీ ప్రోగ్రాం (డిప్లమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్) ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్, మండల ప్రజా పరిషత్ ఛైర్మన్ ఓలం చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ శిక్షణ ద్వారా డీలర్లకు వారానికి ఒక రోజు సంవత్సరంలో 48 వారాలపాటు వ్యవసాయం, అనుబంధ రంగాల మీద ఎరువులు పురుగుమందులు విత్తనాల వాడకంపై పూర్తిస్థాయిలో కెవికె మల్యాల, రీజినల్ అగ్రికల్చర్ స్టేషన్ వరంగల్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి.చత్రు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా రిటైర్డ్ ఏడిఏ దుశెట్టి నరేందర్ గౌడ్, ఎంపిపి ఓలం చంద్రమోహన్ మాట్లాడుతూ శిక్షణలో పాల్గొనే డీలర్లు తప్పనిసరిగా పూర్తి స్థాయిలో శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమం కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహించడం సంతోషకరమైన విషయం అని శిక్షణలో పాల్గొనే ఇన్పుట్ డీలర్స్ వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి రైతు సోదరులకు తోడ్పడాలని సాగులో ఖర్చులు తగ్గించి మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగించి రైతులనునష్ట నివారణ చర్యల నుంచి కాపాడాలని కోరారు. డీలర్లు ఈ యొక్క శిక్షణ తరగతులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఇటు వ్యవసాయ శాఖకు అటు రైతులకు వారధిలా పనిచేసి రైతులకు మంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ వివిధ పంటలలో వచ్చు తెగుళ్లు పురుగులు వాటి నివారణ చర్యలు, వివిధ పంటలలో వాడే కలుపు మందుల మీద మేలైన యాజమాన్య పద్ధతుల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సాంకేతిక వ్యవసాయ అధికారి జి.సారయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు డి.రాజేందర్, ఎల్.స్రవంతి, జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఇన్పుట్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు 97 శాతం హాజరు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు మొదటి రోజు 97 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భైరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. థియరీ పరీక్షలు బుధవారం ప్రారంభం అయిన విషయం తెలిసిందే. పట్టణంలోని వివిధ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. జనరల్ విభాగంలో 3350 మంది విద్యార్థినీ, విద్యార్థులకుగాను 3264 మంది హాజరు కాగా 86 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1318 మంది విద్యార్థులకు గాను 132 మంది గైర్హాజరై 1186 మంది పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు. జనరల్ విభాగంలో 97.43 శాతం, ఒకేషనల్ విభాగంలో 89.98 శాతంగా నమోదైనట్లు వివరించారు. ఒకేషనల్, జనరల్ విభాగాల్లో మొత్తం 4668 మంది విద్యార్థులకు 4450 మంది పరీక్షలు రాసినట్లు తెలిపారు. కాగా ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

18న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 18న కలెక్టరేట్‌లో ప్రైవేటు రంగంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఉమారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వైఎస్‌కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీలో హెల్పర్స్, పికర్స్,ప్యాకర్స్ 90, హెచ్ఆర్ రిక్రూటర్స్, ఫీల్డ్ రిక్రూటర్స్ 5. ప్రొడక్షన్ 200, న్యూస్ రిపోర్టర్ 10 పోస్టులకు ఇంటర్వ్యూ ఉంటుందని, ఆయా పోస్టులను బట్టి వివిధ ఖాళీలకు 10వ తరగతి నుండి డిగ్రీ వరకు అర్హతగా నిర్ణయించారని, ఎంపికైన వారికి వేతనంతో పాటు ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయం ఉంటుందని, హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న యువతీ యువకులు కలెక్టరేట్‌లోని రెండవ ఫ్లోర్‌లో రూం. నం.29లో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని, వివరాలకు 79954 30401 ఫోన్‌లో సంప్రదించాలని సూచించారు.

నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలి

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు మంజూరీకై బుధవారం మంత్రి కేటీఆర్‌ను మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిసి, వినతి పత్రాన్ని అందజేశారు. నియోజక వర్గ పరిధిలోని వెలేరు మండలంలో ఇటీవలజరిగిన రైతు ధన్యవాద బహిరంగసభలో కడియం,మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈమేరకు ధర్మసాగర్ నుంచి తరిగొప్పుల వరకు ముప్పారం, నారాయణగిరి, పీచర, మద్దెల గూడెం, కొమ్ముగుట్ట, లింగంపల్లి, శ్రీపతిపల్లి కలుపుకొని సుమారు 35 కి.మీ మేర బి.టి.రోడ్డు వెడల్పు చేయుట. కొత్తగా ఏర్పడిన రెండు మండలాలు వేలేరు, చిల్పూర్ మండల కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంతో పాటుగా, మండల కాంప్లెక్స్, మండల కేంద్రంలో గల 30 పడకల దవాఖాన స్థలంలో నూతనభవనం నిర్మించి 100 పడకల ఆసుపత్రి, స్టేషన్ ఘన్పూర్, చాగల్, శివునిపల్లి గ్రామాలను కలుపుకొని మునిసిపాలిటి మంజూరు చేయాలని నివేదిక రూపంలో అందజేయగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

వినియోగదారుడు హక్కును వినియోగించుకోవాలి : అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రతి యొక్క పౌరుడు బాధ్యతగా తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలని అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ అన్నారు. బుధవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం-మార్చి 15, 2023 సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింగరావు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ అంశం పైన, వినియోగదారుల పరిరక్షణ చట్టం వివరాలు, సేవలు, ఫిర్యాదులు,భాద్యతలకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భాద్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలన్నారు. 2020 సంవత్సరంలో జిల్లాలో కలెక్టరేట్‌లో వినియోగదారుల సమాచార కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం క్లీన్ ఎనర్జీ ట్రాన్సిమిషన్ అంశాన్ని పొందుపరచడం జరిగిందని, వినియోగదారుల రక్షణ చట్టం, 2019,వినియోగదారుల హక్కులు, వినియోగదారుల బాధ్యతలు, జిల్లా వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశములు విపులంగా వివరించడం జరిగిందని తెలిపారు. వినియోగదారుల చైతన్యము కోరకుసురక్షితమైన, నాణ్యమైన సరకులు, సేవలు పొందే హక్కు ప్రతి ఒక వినియోగదారునికి ఉంటుందని, అందులో ఏదైనా పొరపాట్లు, నష్టం జరిగితే వాటికి సరైన న్యాయం పొందేందుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని, దానికి వినియోగదారుల చట్టం ఉందని ఈ చట్టం ద్వారా వినియోగదారుల సమస్య పరిష్కారం చేసి నష్ట పరిహారంఇప్పించేందుకు వినియోగదారుల ఫోరమ్ పని చేస్తుందన్నారు. ప్రతి వినియోగదారుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని అవగాహన పెంచుకొని తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను కొనుగోలు చేసే ప్రతి ఒక్క వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని, దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ యొక్క చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి ఖచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలని,ప్రతి వస్తువుపై ఎక్స్పైరీ తేదీని గమనించాలని ప్రజలు ఇటువంటి విషయాలను అవగాహన కలిగి ఉండాలని ఈ విషయమై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు పట్టణంలో కొన్ని చోట్ల గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారుల నుండి బిల్ కంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేసినందుకు పౌర సరఫరాల శాఖ నేతత్వంలో వినియోగదారుడికి న్యాయం చేసి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ కి పెనాల్టీ విధించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ కృష్ణవేణి, డీసీఐసీ ఇంచార్జి వి. సుధాకర్,మామిడాల సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు, మహ-బాదు వినియోగదారుల సంక్షేమ సంఘాలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 9 న బయ్యారంలో జమిలి మహా ధూం.. ధాం..

విమలక్కకు, రాంబాబుకు, నాగన్నకు, నాగరాజుకు జెమిలి పురస్కారాలు

నవతెలంగాణ-బయ్యారం

జెమిలి ప్రజా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 9వ తేదీన మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో 9వ సాంస్కృతిక కళా మహొత్సవాలు ఆటా పాటలతో కూడిన ధాం ధాం.. కరపత్రాన్ని జమిలి రాష్ట్ర కమిటీ కన్వీనర్ లింగాల వెంకన్న, కో -కన్వీనర్ బొడ్డు కుమార స్వామి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉత్సవం సందర్భంగా తమ తమ రంగాలలో విశిష్ట సేవలు అందించిన విశిష్టమైన వ్యక్తులైన విమలక్కకు, పాటమ్మ రాంబాబుకు, అంబటి నాగన్నకు, వెంగల్ నాగరాజుకు పౌర పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించడం జరుగుతుందని, ఈ మహా ధూం.... ధాం.... కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నాన్ స్టాప్‌గా నిర్వహించబడుతుందని,ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేయుచున్న 100 మంది కళాకారులచే వివిధ రకాల సాంస్కృతిక కళా మహా ప్రదర్శనలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ రమేష్, లైవ్ ఐక్యవేదిక మండల ప్రెసిడెంట్ జర్పుల శ్రీను, బిసి సంఘ నాయకులు గౌని భాస్కర్, చల్లా గోవర్దన్, గాయకుడు, కొమిరె వెంకన్న, వన్నం రామారావు, తుడుం రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కేబీసీ లాటరీ పేరుతో వాట్సాప్‌లో మెస్సేజ్‌లు వస్తున్నాయా...?

తస్మాత్ జాగ్రత్త : జిల్లా ఎస్పీ, శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

కౌన్ బనేగా కరోడ్ పతి లాటరీ" పేరుతో వాట్సప్ వేదికగా సైబర్ నేరగాళ్లు ఆర్థిక మోసాలకు పాల్పడు తున్నారు అని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. వాట్సప్‌లలో తెలియని వ్యక్తుల నుండి మెస్సేజ్‌లు వస్తున్నాయి. అవి 'సైబర్ నేరగాళ్ల' నుండి వస్తున్నాయి. అని తెలుసుకునేలోపే ఫైబర్ మోసం జరిగిపోతుంది అని అన్నారు. మీరు దుబాయి/ముంబై లో నిర్వహించిన కౌన్ బనేగా కరోడ్ పతి లక్కీ డ్రా లో మీయొక్క మొబైల్ నెంబర్ మొదటి బహుమతి గా 25,00,000/- గెల్చుకున్నారు అని మీయొక్క వాట్సన్‌కి మెస్సేజ్ వస్తుంది అని అన్నారు. అదే విధంగా సైబర్ నేరస్తుడు వాట్సప్ నెంబర్‌తో లింక్ పంపించి చాట్ చేయమని చెప్తాడు. మీరు గెల్చుకున్న లాటరీ డబ్బులను తీసుకోవడానికి సర్విస్ టాక్స్ ఇన్కమ్ టాక్స్ అంటూ కొంత డబ్బులను వాళ్ళు చెప్పిన బ్యాంక్ అక్కౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయమంటారు అని తెలిపారు. మీరు డబ్బులు పంపిన వెంటనే ఆ సైబర్ నేరస్తుని మొబైల్ నెంబర్ స్విచ్ ఆఫ్ చేసుకుంటాడు అని అన్నారు. కౌన్ బనేగా కరోడ్ పతి లక్కీ డ్రా పేరుతో అలాంటి సందేశం ఏదైనా వచ్చినట్లయితే జాగ్రత్తగా ఉండండి అని హెచ్చరించారు.సైబర్ నేరస్తులు వాట్సప్‌లో పంపే కేబీసీ లక్కీ డ్రా లాటరీ మోసాల బారినపడకుండా వుండటానికి మార్గదర్శకాలు పాటించాలని కోరుతున్నాము.మీరు కౌన్ బనేగా కరోడ్ పతి లేదా మీలో ఎవరు కోటిశ్వరులు లాంటి వాటిలో పాల్గొనకుండా ఉండాలని సూచించారు.అలాంటి మెసేజ్‌లు వచ్చి నట్లైతే వాటినిపట్టించుకోకండి. అని ఎస్పీ తెలిపారు. మెసేజ్ లింక్ ఉంటే దానిపై క్లిక్ చేయకండి. సందేశం పంపిన లేదా కాల్ చేసిన వ్యక్తిని బ్లాక్ చేయండి. తద్వారా మీరు మళ్లీ మోసపోకుండా ఉంటారని తెలిపారు.

ఇద్దరు మాజీ ఉపముఖ్యమంత్రులు...

చోద్యం చూస్తున్నారా..?

కాంగ్రెస్ నేత సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గంలో రిజర్వాయర్ గుండా పక్క నియోజకవర్గానికి నీళ్ళు తరలిస్తుంటే, అధికార పార్టీ ఇద్దరూ ఉపముఖ్యమంత్రులు చోద్యం చూస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ధ్వజమెత్తారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈప్రాంతంలో రైతులు పండించే పంటలకు సాగునీరు అందక అరిగోస పడుతున్నారని వాపోయారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ పుణ్యాన రిజర్వాయర్ కింద వందల ఎకరాలకు సాగు నీరు అందించిన ఘనత ఆయనదే అన్నారు. అదీగాక 24గంటలు సాగుకు నిరంతర విద్యుత్ అని, సమయపాలన లేకుండా కోతలు విధించడం వల్ల, పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. తక్షణమే తగిన చర్యలు తీసుకొని ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి నీళ్ల రప్పించి, స్థానిక రిజర్వాయర్ నింపి యాసంగి పంటకు సరిపోయే నీళ్ల అందించాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ఐక్యం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన ఒకరికి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.50 వేలు చెక్కును పర్ష రమదేవి బుధవారం బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎంపీ రఫీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, యూత్ నాయకుడు అశోక్ రెడ్డి, అడవ అశోక్, సీనియర్ నాయకులు కూతురు దామోదర్ రెడ్డి, అడప సత్తయ్య, హంస భద్రయ్య, బీక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధి ముచ్చెర్లలో సీఎంఆర్ఫ్ కింద మంజూరైన రూ.1 లక్ష చెక్కును బాధితురాలు కూనమల్ల రాణికి బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు మంజూరైన చెక్కును లబ్దిదారుకు స్వయంగా ఇంటికివెళ్లి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర ప్రమోద్, పులెంట్ల శ్రీదర్, చిర్ర రాజేష్, మట్టెడ పౌల్, కన్నె బోయిన రాజు,చిర్ర సోమయ్య కర్ర సాంబ శివారెడ్డి, బండ సాయి రెడ్డి, చిర్ర శ్రవణ్, మట్టెడఅనిల్,బొక్క ప్రవీణ్, బైరి సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

దిగజారిన రాజకీయాలకు కేరాఫ్ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

దిగజారిన రాజకీయాలకు పాల్పడుతూ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న నర్సంపేట అధికార పార్టీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని జాతీయ రహదారి 365 పై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ గత సంవత్సరం జనవరిలో అకాల వర్షాలు పడి నర్సంపేట నియోజకవర్గంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పిన రాష్ట్రప్రభుత్వం సంవత్సరమైనా ఇవ్వకుండా రైతులను మభ్యపెడుతూ కాలయాపన చేస్తూ మాది రైతు ప్రభుత్వం అని సిగ్గు లేకుండా చెప్పుకుంటూ తిరుగుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు దెబ్బతిన్న పంటలను చూసి నష్టపరిహారం వెంటనే అందిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన తర్వాత వచ్చిన నష్టపరిహారాన్ని స్థానిక ఎమ్మెల్యే రాజకీయ ప్రయోజనాల కోసం ఆపుతూ నష్టపోయిన రైతులకు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. మాది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే నాయకులు రైతులను పట్టించుకోవడమే లేదని తెలిపారు.

ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బుద్ధి తెచ్చుకొని త్వరలోనే వచ్చినా నష్టపరిహార చెక్కులను రైతులకు అందివ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ప్రజాప్రతినిధులను, అధికారులను ఊర్లలో తిరగనివ్వమని హెచ్చరించారు. అనంతరం పోలీసులు ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఇస్తారి శేఖర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు భూక్య బొసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుటుంబ రఘుపతి, సుదర్శన్, నల్లగొండ సుధాకర్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, మాజీఎంపీటీసీ జిల్లా మునీందర్, రాజిరెడ్డి, రమేష్, తిరుపతి, వెంకన్న, నాగరాజు, ఇతర మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

35 మందికి లర్నింగ్ లైసెన్స్ పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తండ్రి గండ్ర మోహన్ రెడ్డి స్మారకార్థం వారి మనవడు గౌతంరెడ్డి ఏర్పాటు చేసిన జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన 35 మంది యువకులకు హనుమకొండ ఆర్టీవో కార్యాలయంలో లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లను అందజేశారు. జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లోని యువకులకు గత కొన్ని రోజుల నుండి ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ నేర్పిస్తున్నారు. అర్హత సాధించిన కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన యువకులకు లర్నింగ్ లైసెన్స్ లను హన్మకొండ ఆర్టిఓ ఆఫీస్ నందు అందజేశారు. దీనితో యువకులు జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలు కోరిన చోట కంటివెలుగు శిబిరాలు

నవతెలంగాణ-కాజీపేట

విజయవంతంగా కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన కరుణాకర్ అన్నారు. డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం కార్పొరేటర్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలకు రీడింగ్ గ్లాసులు పంపిణీ చేస్తున్నారని మరికొంత మందికి ప్రిస్కిప్షన్‌గ్లాసులను పరీక్షించిన 2 వారాల్లో ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మడికొండ పట్టణ శాఖ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్,నాయకులు నర్మెట బిక్షపతి గాండ్ల, కృష్ణమూర్తి, పల్లపు కుమార్ రాజ్,రాజుకుమార్,వెంకటస్వామి, దేవేందర్ ఆరోగ్య కేంద్రం సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

వసంత నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట జూబ్లీ మార్కెట్ నందు గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది నుండి శ్రీరామనవమి వరకు జరుగు వసంత నవరాత్రి ఉత్సవాలు, శ్రీరామనవమి సీతారామ కళ్యాణ మహోత్సవాల కరపత్రల ఆవిష్కరణ ఆలయ అర్చకులు జగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ చర్మ మాట్లాడుతూ 22 బుధవారం నుండి 30 గురువారం వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని, 22 న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పంచామతాభిషేకము, అలంకరణ, ఆకు పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తమూర్తులైన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామికి కలిశ స్థాపన, గణపతి పూజా, నవగ్రహ మండపారాధన, కార్యక్రమాలు జరుగుతాయన్నారు,30న శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనగం యాదగిరి, గన్ను రమేష్, బెదిరకోట రంజిత్, చిలువేరు మహేష్, రావుల వెంకట్, దారం సత్యనారాయణ, రమేష్, హరినాథ్ ,సురేష్ కుమార్, రఘు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళ వారం ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిపల్లి లో చోటు చేసుకుంది. ఎస్సై రాజన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం పైడిపల్లి గ్రామానికి చెందిన వీర రాజేష్ (30) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. మంగళ వారం కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మతునికి భార్య హైమా, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాజేష్ మతి పట్ల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజన్ బాబు తెలిపారు.

అడ్డుగా ఉన్న డబ్బాల తొలగింపు

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామ పంచాయతీలో గల పాఠ శాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న నూతన ప్రహరీ గోడకు ప్రక్కనే అనుకోనున్న డబ్బాలు అడ్డుగా ఉన్నాయని, ప్రహరీగోడ నిర్మాణ పనులు ఆగిపోయాయని అడ్డుగా ఉన్న డబ్బాలను తొలగించాలని పై అధికారుల ఆదేశాల మేరకు డబ్బాలను తొలగించినట్టు పంచాయతీ కార్యదర్శి దోమల రజిత పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన వివరాల ప్రకారం మన ఊరు మనబడి కార్యక్రమంలో మంజూరైన నిధులతో పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులు డబ్బాలు అడ్డుగా ఉండడంతో ఆగిపోయాయని, అడ్డుగా ఉన్న డబ్బాలను తొలగించాలని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ లచ్చయ్య ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్‌కి గతంలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో మండల పంచాయతీ అధికారి డబ్బా యజమానులతో, స్థానిక సర్పంచ్, మండల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అడ్డుగా ఉన్న డబ్బాలను తొలగించాలని నోటీసులు జారీ చేశారు.

మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డుగా ఉన్న డబ్బాలను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన సమయం పూర్తి కావడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీసుల సహకారంతో అడ్డుగా ఉన్న డబ్బాలను తొలగించినట్టు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి





నవతెలంగాణ-వరంగల్

వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ వరంగల్ కార్యదర్శి జే ఉపేందర్ రావు అన్నారు. వరంగల్, పోచమ్మ మైదాన్ లోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ మనకు నిత్యజీవితంలో ఎదురయ్యే కనీస అవసరాల చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు. ఏ వస్తువు కొన్ననూ, ఏ సేవ పొందిననూ, ఏ ఉద్దేశంతో కొన్ననూ దానికి ప్రయోజనం కలగాలి గాని, హాని కలగకూడదని అన్నారు. వ్యాపారుల మోసాలు, అవకతవకల పట్ల అవగాహన కలిగి ఉంటే మనం నష్టపోవడం అంటూ జరగదు అని సూచించారు. ఈ సందర్భంగా రైట్‌టసేఫ్టీ, రైట్‌టుబి ఇన్ఫార్మెడ్, రైట్ టు చూస్, రైట్ టు కన్జూమర్ ఎడ్యుకేషన్ గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యన్సిఆర్సి చైర్మన్ దేవా సాంబ మూర్తి, జనరల్ సెక్రెటరీ కే రామ్ రెడ్డి ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం జనార్దన్, న్యాయవాదులు ఆర్ సురేష్, ఆర్ రజిని లు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : వినియోగదారుడు తమ హక్కులను కొట్లాడి సాధించుకోవాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి అధ్యక్షతన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్ కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వినియోగదారులు తప్పని సరిగా తను కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదు అడిగి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆకుతోట రమేష్, కేదాసి వెంకటేశ్వర్లు, ఆకుతోట సాంబయ్య, వేల్పుల కుమార్, ఆరెల్లి వెంకటస్వామి, పావుశెట్టి వెంకటేషం, కోడెల మురళి, వేణు, రాంరాజు, కుమార్, సాంబయ్య, చంద్రమౌళి, రాజిరెడ్డి, సతీష్, రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్ఎల్ సౌజన్య తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైయిస్ చైర్మన్ డాక్టర్ అనిత రెడ్డి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటు బాధ్యతగా వస్తు కొనుగోలు చేసినప్పుడు సంబంధిత రసీదు అడిగి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత, కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ పథకం వరం : ఎమ్మెల్యే సతీష్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం గొప్పవరమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నా రు. బుధవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సిఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్, హనుమకొండ జెడ్పీచైర్మన్ డాక్టర్‌మారేపల్లి సుధీర్ కుమార్‌లు పంపిణీ చేశారు. ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు గొప్ప వరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలపక్షపాతి అని అన్నారు. కళ్యాణ లక్ష్మి 33 చెక్కులు రూ.3,30,3828 లు సీఎం రిలీఫ్ ఫండ్ , 18 చెక్కులు రూ.6,17,500లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించగా, హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 20న హుస్నాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతున్న సందర్భంగా ఎల్కతుర్తి మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అనంతరం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు అంబాల రాహుల్ కు బిఆర్ఎస్ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు యేల్సూరి స్వామి, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు తంగెళ్ల ప్రవీణ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ,కార్యదర్శి జడ్సన్, బీసీ సెల్ అధ్యక్షులు చెవుల తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ధర్నా హాస్యాస్పదం : బీఆర్ఎస్



నవతెలంగాణ-నల్లబెల్లి

రైతులకు పంట నష్టపరిహారం వచ్చిందని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బుధవారం బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. గడిచిన నాలుగేళ్లు పత్తాలేని కాంగ్రెస్ నాయకులు ఇవ్వాలా లేచి రాజకీయ పదం కోసం ధర్నా నాటకాలు చేస్తున్నారని, గత ఐదేళ్ల క్రితం ఎమ్మెల్యేగా పనిచేసిన దొంతి మాధవరెడ్డి నర్సంపేటకు చేసిన ఒకమంచి పనిఏమిటో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలుపాలని అన్నారు. నియోజకవర్గ రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రైతు బిడ్డ మన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నష్టపోయిన రైతుల కోసం జీవో 44 ద్వారా సుమారు రూ.7 కోట్ల రూపాయల పంట నష్ట ప రిహారం తీసుకొ చ్చారని గుర్తు చేశారు. రేపో మాపో నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా జరుగుతుందని తెలిపారు.

రైతుల కోసం పైలెట్ ప్రాజెక్టు ద్వారా నర్సంపేట నియోజకవర్గం వర్గానికి సబ్సిడీ మోటార్ల పంపిణీచేశారు. గోదావరి జలాలను నర్సంపేట నియోజక వర్గానికి తెచ్చిన ఘనత ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, క్లస్టర్ ఇన్చార్జులు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, మాలోతు ప్రతాప్‌సింగ్, గోనెల నరహరి, బుచ్చిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకన్న, ధర్మారం సాంబయ్య, కక్కర్ల సురేష్, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

అక్షర దీ ప్లానెట్ స్కూల్ సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా



నవతెలంగాణ-హసన్‌పర్తి

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్షర దీ ప్లానెట్ స్కూల్‌ను సీజ్ చేయాలని, యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ బుధవారం ఎర్రగట్టు గుట్ట క్రాసురోడ్డులోని ఆ విద్యా సంస్థ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల ప్రసన్న కుమార్, బాషబోయిన సంతోష్‌లు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ప్రారంభించిన కార్పొరేట్ అక్షర దీ ప్లానెట్ పాఠశాలను వెంటనే సీజ్‌చేయాలన్నారు. అక్షర పాఠశాల ఇప్పటికే వంద అడ్మిషన్లు చేసిందని కనీసం బిల్డింగ్, ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్‌తో పాటు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జిల్లాకేంద్రంలో విచ్చలవిడిగా ప్రారంభిస్తే విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉండటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా పాఠశాలను సీజ్ చేసి క్రిమినల్ కేసునమోదు చేయకుంటే 2000 మంది విద్యార్థులతో డీఈవో ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిన జిల్లా విద్యాశాఖ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానిక చేరుకొన పాఠశాలను తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా పాఠశాల యాజమాన్యం పాఠశాల భవనానికి తాళం వేసి పారిపోయినట్లు స్థానికుల చెబుతున్నారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్, కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్, జిల్లా నాయకులు రాజు, కుశాల్, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు : డీసీపీ ఎంఎ బారి



నవతెలంగాణ-కాజీపేట

నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కషి చేద్దామని వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ బారి పిలుపునిచ్చారు. కాజీపేట పట్టణం పాతిమానగర్ లోని సెయింట్ గ్యాబ్రియల్ ప్రైమరీ పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం దాతల సహకారంతో కమ్యూనిటీ, నేను సైతం సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కాజీపేట సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో ఎంతో లాభం ఉంటుందన్నారు. సీసీ కెమెర వంద మందితో సమానం అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో నేరాలు జరుగకుండ కాపాడడంతో పాటు ఏలాంటి అసాంఘీక సంఘటనలకు తావుండదన్నారు. ఎక్కువ మంది సంచరించే ప్రతి చోట సీసీ కెమెరాలు తప్పనిసరి అవసరం అన్నారు. సీసీ కెమెరాల టెక్నాలజీతో సరైన నేరస్థులను పట్టుకుని చట్టానికి అప్పగించడంతో అమాయికులు బలి కారని తెలిపారు. దేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటులో తెలంగాణ రాష్ట్రం మొదటి వరుసలో ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండ పోలీస్ వ్యవస్థ ముందుకు సాగదన్నారు.

'ప్రతి ఒక్కరు తమ -పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని పో లీస్‌లకు సహకరించాలన్నారు. దాతలు సీసీ కెమెరా ల ఏర్పాటులో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను పోలీసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎలకంటి రాములు, సంకు నర్సింగరావు, మానస రాంప్రసాద్, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, ఫాదర్లు సేల్వారెడ్డి, జోసఫ్రెడ్డి, ఆంథోనీలు ఎస్సైలు రవికుమార్, ప్రమోద్కుమార్, వెంకటేశ్వర్లు, శ్వేతలతో పాటుగా నార్లగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తనిష్క్ జ్యువెల్లరీస్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచంలోనే పేరుగాంచిన టాటా వారి తనిష్క్ స్టోర్‌నందుకస్టమర్లకు మహిళలతో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలుఅత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మందిమహిళలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కాళోజీ వైద్య ఆరోగ్య యూనివర్సిటీ రిజిస్ట్రారు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి హాజరయ్యారు. హాజరైన ఇతర అతిధులు డాక్టర్ సజన బ్లడ్ డొనేషన్ మోటివేటర్ కళ్యాణి కస్టమర్లకు మొట్టమొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం తనిష్క్ వరంగల్ ప్రాంచెస్ ప్రముఖ సమాజసేవకులు యశోద నారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. యశోదనారాయణ రావు స్వాగతం పలుకుతూ ప్రపంచంలోనే అత్యంత నమ్మదగిన బంగారు, ఆభరణాలు తనిష్క్, ఇందులో ప్రత్యేకత ఒక అమ్మకాలు మాత్రమే కాకుండా కస్టమర్లతో స్నేహపూర్వక సత్సంబంధాలు కలిగి ఉండడం మా ప్రత్యేకత అన్నారు. బంగారు, వజ్రాభరణ ల రంగంలో మొట్టమొదట స్వచ్ఛత సర్టిఫికేట్ అది చేసింది సైతం, బంగారం ఆభరణాలు స్వచ్ఛత తెలిపే పురిటి మెషిన్ సైతం అందరికీ పరిచయం చేసింది తనిష్క్ అని అన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళాలు. అన్ని రణాల్లో ప్రగతి సాధిస్తున్నారూ, మహిళలతో గౌరవిస్తూ తనిష్క్ కార్యక్రమాలు చేపట్టారు. కస్టమర్లు తనిష్కీతో వారికున్న ఉన్న అనుబంధాన్ని ఇతర మహిళలకు పంచుకున్నారు. అనంతరం విజేతలకు తనుష్క్ జ్యువెలరీ నుండి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హరిప్రియ, వాణి , రత్నకుమారి, మాధురి, నీరజ,డాక్టర్ రోషన్ , తనుష్క జ్యువెలర్స్ స్టోర్స్ స్టాప్ మహిళా డాక్టర్లు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

పెంబర్తి శివారులో వలస కూలీ హత్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి శివారులో వలస కూలీ హత్యకు గురైన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం కాజీపేట విష్ణుపురికి చెందిన ఎనగందుల బాబు పెంబర్తి శివారు ఇండియన్ హైస్కూల్ సమీపంలో శ్రీనివాసరావుకు చెందిన సుమారు ఒక ఎకరం భూమికి చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలోనే బాబు ఈనెల 8న కాజీపేట అడ్డా మీద ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు కూలీలను మాట్లాడుకొని అక్కడే (పనిచేసే చోట) తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసి పనులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే నలుగురు వ్యక్తులలో సూరజ్ (35) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఘటన స్థలంలో మృతుడి తలపై ఇతర చోట్ల ఇనుప రాడ్డుతో కొట్టినట్లు ఆనావాళ్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు గొడవపడడంతోనే సూరజ్ మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా వలస కూలీల పట్ల యజమానులు అప్రమత్తంగా వ్యవహరించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. వలస కూలీలను పనిలో పెట్టుకునే ముందు వారి గత చరిత్రను, కుటుంబవివరాలను తెలుసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. పూర్తిబాధ్యత యాజమాన్యంపైనే ఉంటుందని పోలీసులు తెలిపారు.

మహిళలు అన్యాయాన్ని ఎదిరించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు తమకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించినప్పుడే సమా జంలో ఆత్మగౌరవం పెరుగుతుందని సఖీలీగల్ కౌన్సిలర్ ఎ. శ్రీదేవి అన్నారు. మండలంలోని చింతగట్టులో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సఖీ వన్ స్టాప్ సెంటర్ హన్మకొండ నిర్వాహకులు మహిళల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సఖీ వన్ స్టాఫ్‌సెంటర్ సేవలను అన్యాయానికి గురవుతున్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్యాయానికి గురవుతున్న మహిళలు, యువతులు, కిశోర బాలికలు సఖీ వన్ స్టాప్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 181 లేదా ఫోన్ నెంబర్ 0870-2452112నెంబర్‌లను సంప్రదించాలని కోరారు. మహిళలు ఉచితంగా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సఖీ వన్‌స్టాప్‌సెంటర్ కేస్‌వర్కర్ వి.వినీల, మహిళాసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్‌జేసీ సెట్-2023కు దరఖాస్తుల ఆహ్వానం

టీఎస్ఆర్‌జేసీ సెట్ జిల్లా కన్వినర్ బి.బాలరాజ్‌గడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో ప్రవేశం కొరకు టీఎస్ఆర్‌జేసీ 2023-2024 విద్యాసంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం టీఎస్ఆర్‌జేసీ సెట్-2023కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీఎస్ఆర్‌జేసీ సెట్ జిల్లా కన్వినర్, టీఎస్ఆర్‌జేసీ బాలికల గురుకుల కళాశాల హసన్‌పర్తి ప్రిన్సిపాల్ బి.బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రతి గ్రూపుకు 35 సీట్ల చొప్పున తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశాల కోసం ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 31వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 6వ తేదీన జరిగే టీఎస్ఆర్‌జేసీ సెట్-2023 ప్రవేశ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2023లో 10వ తరగతి పరీక్షకు హాజరవుతున్న తెలంగాణ 33జిల్లాల విద్యార్థులు రూ.200 దరఖాస్తు రుసుము చెల్లించి ఆన్‌లైన్ లో సంబంధిత వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 040-24734899లో సంప్రదించాలని కన్వీనర్ సూచించారు.

అశోక సెంటర్లో టీఎస్‌పీఎస్‌సీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈరోజు హన్మకొండలోని అశోక సెంటర్ లో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీ ఎస్ పి ఎస్ సి చైర్మన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షల పేపర్లులీకేజ్ జరగడం అనేది నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడటమే అని, తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను ఉద్యోగాలకోసం వారు పస్తులుండి పిల్లలను చదివిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నపత్రాలకు కనిస భద్రత కూడా కల్పించలేకపోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. ఇప్పటికే టీఎస్పీఎస్సీ అనేక పోటీ పరీక్షలు నిర్వహించిందని ఆ ప్రశ్న పత్రాలు కూడా లీకేజీ జరిగిందా లేదా అనేది విచారణ జరిపించాలని,అలాగే టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్ నిర్వహణలో సంబంధం ఉన్న వారందరినీ కఠినంగా శిక్షించాలని, ప్రశ్నపత్రాలు లీకేజ్ విషయంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తక్షణమేటి ఎస్ పి ఎస్ సి చైర్మన్ ను పదవి నుండి తప్పించి వెంటనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా ఏఈ ఎగ్జామ్ కి సంబంధించి తేదీలను మళ్లీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఇకనైనా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడకుండా ప్రశ్నా పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేసారు. లేనియెడల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రాచకొండ రంజిత్,శివకుమార్, ముష్రాఫ్, అర్జున్, మహేష్, వంశీ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.





ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు కళాశాల అధ్యాపకులు పూర్తి ఏర్పాట్లను చేశారు. విద్యా ర్థులకు కావలసిన త్రాగునీరు మొదలైన సౌకర్యాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు తెలుగు, హిందీ, సాంస్క్రిట్ (జనరల్), జి.ఎఫ్.సి(ఒకేషనల్) పరీక్షలకు మొత్తం 144 విద్యార్థులకు 14 మంది గైర్హాజరై 130 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాసినట్లు డి.ఓ శంకర్ తెలిపారు.

ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండల కేంద్రానికి చెందిన చిర్రా వెంకట్ రెడ్డి, ఎర్రబోయిన లక్ష్మి, ముదిగొండ శ్రీహరి, నిమ్మకంటి దుర్గాప్రసాద్‌లకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. 2,50,000 ఎల్‌ఓసిని బుధవారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఆమెడపు కమలాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చింతకింది సురేష్ ఆమెడపు కిరణ్ రెడ్డి ముక్కెర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పై దృష్టి సారించాలి : సీడీపీవో



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులు, గర్భిణీలు,బాలింతల ఆరోగ్యం పై దృష్టి సారించాలని సీడీపీఓ జె. హైమావతి తెలిపారు. బుధవారం మండలంలోని ఫత్తేపురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా, శిశు మాసోత్సవాలు నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాధాన్యతపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జలగం సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ గూడెల్లి సోమనరసమ్మ వెంకన్నతో కలిసి సిడిపిఓ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు,చిన్నారుల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడి సెంటర్లలో లబ్ధిదారులకు పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ, పద్మ, ప్రేమ సుధ, జ్యోతి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-మరిపెడ

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన మహనీయులు కాన్షిరాం అని బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు బానోత్ శేఖర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో బిఎస్పీ మరిపెడ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరాం 89వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బానోత్ శేఖర్ నాయక్ ముఖ్యఅతిధిగా హాజరై కాన్షిరాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారతదేశ సామాజిక వ్యవస్థలో అక్షరానికి, సంపదకు, అధికారానికి దూరంగా నెట్టివేయబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలను ఏకం చేయడానికి, బహుజన మహనీయుల సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువచేయడానికి, వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టి, ఉద్యోగులను, మేధావులను, విద్యార్థులను, ప్రజలందరినీ ఏకం చేసి,దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించి,పేదలకు పాలన పగ్గాలు అందించిన మహోన్నత బహుజన మహనీయులు దేశ నాయకులు మాన్యశ్రీ కాన్షిరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి, నాయకులు గుగులోత్ భాసునాయక్, బానోత్ ప్రవీణ్ నాయక్, తేజావత్ వీరన్న నాయక్,సూరబోయిన వెంకన్న, భాషిపంగు సత్యం, చంద్రయ్య, గోపన్న, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలం కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ మండల అధ్యక్షులు గువ్వల బిక్ష పతి ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్షీరాం 89వ జయంతి వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ జన గామ జిల్లా ఇంచార్జ్ నీర్మాల రత్నం మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా బహుజనులను అణిచివేస్తున్న కులాన్ని ఎదిరించి, బలహీన బహుజన కులాలను బలమైన బహుజన శక్తిగా పరివర్తన చెందిన మహానేత కాన్షరామ్ అని" ఓట్లు మావి సీట్లు మీవా "అనే నినాదాలతో అగ్రకుల రాజ్యాధికారానికి తూట్లు పొడిచిన రాజకీయవేత్త అని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఇరుగు మహేందర్, మండల ఉపాధ్యక్షులు ప్యాట రాజు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీలో రఘునాథపల్లి మండలానికి పెద్దపీట

వైస్ చైర్మన్‌గా ముసిపట్ల విజయ్



నవతెలంగాణ-రఘునాథపల్లి

ఎప్పుడు ఎప్పుడు అనిఎదురు చూస్తున్న నామినేటెడ్ పదవులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ బుధవారం వ్యవసాయ శాఖ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనగాం మండలం పెంబర్తి గ్రామానికి చెందిన ఉద్యమకా రులు బిల్లేసిద్ధి లింగం కురుమ, వైస్ చైర్మన్‌గా రఘునాథ్‌పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముసిపట్ల విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూనెముందల యాకస్వామి గౌడ్, శివరాత్రి రాజు, మాల రాజు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విజయ్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించిన మంత్రి దయాకర్ రావు, స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో పాటు ఎమ్మెల్సీలు పార్టీ రాష్ట్ర జిల్లా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా పాటుపడతానని ఆయన తెలిపారు.

ఘనంగా మహిళా శిశు మాసోత్సవాలు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం లచ్య తండ గ్రామపంచా యతీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వ హించిన మహిళా,శిశు మా సోత్సవాల కార్యక్రమానికి మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై చిన్న పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ మహిళలు,పిల్లలు ప్రతిరోజూ ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని తెలిపారు.చిరుధాన్యాలైన జొన్నలు, రాగులు, సజ్జలు, పెసర్లు తదితర తృణధాన్యాలలో విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయనీ వాటి ద్వారా అన్ని రకాల పోషక విలువలు శరీరానికి అంది రోగాల బారిన పడకుండా వుంటారని తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్లు రకరకాల చిరుధాన్యాలతో చేసుకొని వచ్చిన ఆహార పదార్థాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ భిక్కు అంగన్వాడి టీచర్లు లీల,శాంతి,రోజా,మరియు ఏఎన్ఎం వర్కర్లు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు తీసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని వడ్డెకొత్తపల్లి ఉపసర్పంచ్ మెర్గిగాడుదుల శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీ రవి అన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో మానుకోట మహిళా శిశు మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ప్రతి ఒక్కరు ఆహారంగా తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో చిరుధాన్యాల వినియోగం మరింత పెరుగుతుందన్నారు. వాటి విలువను ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గతంతో పోలిస్తే మన ఆహార అలవాట్లలో మార్పు రావడం వల్ల చిరుధాన్యాల వాడకం క్రమంగా తగ్గిందన్నారు. దీనివల్ల మధుమేహం, రక్తపోటు లాంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోయాయని చెప్పారు. గతంలో మాదిరిగా చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. బాల్యవివాహాలు, స్త్రీల పట్ల వివక్షత, ఆడపిల్లల సామాజిక ఎదుగుదలకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, అంగన్వాడీ టీచర్లు అరుణ, వెంకటలక్ష్మి, ఝాన్సీ, ఆశ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

త్రాగు నీటి ఎద్దడి రానీయకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో త్రాగునీటి సరఫరా పై మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ విద్యుత్తు మిషన్ భగీరథ అధికారులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మున్సిపాలిటీలో పెరిగిన మంచినీటి కనెక్షన్లు, వేసవి ఉష్ణోగ్రత వంటివి దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు వృథా కాకుండా పర్యవేక్షించాలని అదేవిధంగా చౌర్యం కాకుండా ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి బావులు, బోర్లు నుండి సరఫరా చేసే నీటిని పరీక్షించాలన్నారు.మున్సిపల్ అధికారులు వార్డులు వారీగా పర్యటించి సమస్యలు ఇబ్బందులు గుర్తించాలన్నారు. వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ సురేందర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి రంజిత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, విద్యుత్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని అందంగా తీర్చిదిద్దాలి...

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి వాతావరణం అహ్లాదకరంగా ఉంచాలని అలాగే అందంగా తీర్చిదిద్దాలన్నారు. ముందుగా హాస్పిటల్‌లో డ్రైనేజీ సరి చేయించాలని మురుగు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఆస్పత్రి భవనానికి రంగులు వేయించాలన్నారు.ఆస్పత్రి ఆవరణ మధ్యలో ఫౌంటెన్ నిర్మించేందుకు ఆర్కిటెక్చర్‌తో డిజైన్ తీసుకోవాలన్నారు. హై మాక్స్‌లైట్లు ఏర్పాటు చేయాలని, జనఔషధీ తరలించి జనరిక్ స్టోర్‌లను కూడా ల్యాబ్ వైపు ఏర్పాటు చేయాలన్నారు. జనరేటర్‌ను తొలగించాలని అందులో కిటికీలు నిర్మించాలని గాలి వెలుతురు వచ్చే విధంగా ఏర్పాటు చేసి సెక్యూరిటీకి అప్పగించాలన్నారు. హాస్పిటల్‌కు మధ్య ఉన్న స్థలాన్ని వాహనాల పార్కింగ్‌కు కేటాయించాలన్నారు.నీటి ట్యాంక్ క్రింద ఉన్న రూమును మెయింటెన్స్‌కి ఇవ్వాలని అందులో ఎలక్ట్రిషన్ సిబ్బందికి కేటాయించాల న్నారు. అదనంగా మరో నీటిట్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టుమార్టం రూమును విని యోగించుకోవాలన్నారు. ఆరో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు ఏప్రిల్ 15వ తేదీలోగా పనులు పూర్తి కావాలన్నారు. ఈ సమావేశంలో జనరల్ హాస్పిటల్ పర్యవేక్షకులు వెంకటరాములు, హాస్పిటల్స్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ వెంకట్, లకావత్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఈడబ్లుయంఐడిసి ఈఈ ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ శ్రీనివాసును సస్పెండ్ చేయాలి : సీపీఎం



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవినీతికి పాల్పడి ఎమ్మెల్యేకు తొత్తుగా మారి అర్హులైన ఇండ్లు లేని పేదలకు అన్యాయం చేస్తున్న నర్మెట్ట మండల తహసిల్దార్ శ్రీనివాసును సస్పెండ్ చేయాలని సిపిఎం జనగామజిల్లాకమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో వెల్దండ గ్రామ ఇల్లు లేని నిరుపేదలతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ ఉపేందర్ వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులకు కాకుండా సొంత ఇంటి స్థలాలు, పక్క ఇండ్లు, బిల్డింగులు, వ్యవసాయ భూములు, వ్యాపారాలు ఉన్నవారికి ఇండ్లు కేటాయించడం వారి అవినీతికి నిదర్శనం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో జరిగిన అవకతవకలను జనగాం జిల్లా కలెక్టర్ గారికి ఆర్డీఓకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం హనుమంతపూర్ ఎమ్మెల్యే గెస్ట్ హౌస్‌లో దొంగ చాటున తహసిల్దార్ శ్రీనివాస్ పట్టాలను పంపిణీ చేయడం ఎమ్మెల్యేకు తొత్తుగా మారడం అనడానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఆఫీసుకు రాకుండా ప్రైవేట్ కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగం పట్ల అశ్రద్ధ చూపుతున్నా డని తన ఆఫీసుకు వచ్చిన ప్రజల పట్ల సరైన సమాధానం చెప్పకుండా అసహనం వ్యక్తం చేస్తున్నాడన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెల్దండ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై తిరిగి మళ్లీ విచారణ జరిపి అర్హు లైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, టీజీఎస్ జిల్లా ఉపాధ్యక్షు లు తేజవత్ గణేష్, డివైఎఫ్ఐ నాయకులు భాషాపాక విష్ణు, అజ్మీర సురేష్, చేర్యాల రాధిక, చిలుక పీటర్, మధురబోయిన కొమురయ్య, శివగారి సావిత్రి, చందా చంద్రకళ, కళ్యాణం అనిత, కళ్యాణం కళావతి, కొమరమ్మ, కంతి రేణుక, చిలుక ఎల్లమ్మ, శివ సారపు ఎల్లమ్మ, సత్తయ్య, వెంకటయ్య, ఏసోబు యశ్వంత్, చిలుక చింటూ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించండి : ఐఎఫ్టీయూ



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులు, భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి హాజరై ప్రసంగించారు. ఈనెల పదో తేదీ వరకు బకాయి ఉన్న జీతాలు చెల్లిస్తామని మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లు కార్మికులకు ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరుకు వచ్చిన సందర్భంలో తమ నిరసన తెలియజేయటానికి సిద్ధపడ్డ కార్మికులను బుజ్జగించి ఆపి వేతనాలు చెల్లిస్తామని నమ్మబలికి ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని ఆరోపించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జోక్యం చేసుకొని కార్మికుల నాలుగో నెల జీతం కలుపుకొని ఇప్పించటానికి చొరవ చూపాలని కోరారు. రానున్న ఉగాది పండుగకు కార్మికులు వాళ్ళ కుటుంబ సభ్యులు పస్తులతో ఉండాల్సిన దుస్థితి ఏర్పడకుండా స్పందించాలని ఆయన కోరారు. ఈనెల 20వ తారీకు వరకు వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని రవి హెచ్చరించారు. ప్రభుత్వం ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ఇతర ప్రజాప్రతినిధులకు లక్షలరూపాయలు జీతాలునెలనెలా ఇస్తున్నారు. మరి మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు ఎందుకు ఇవ్వటం లేదన్నారు. స్థానిక మంత్రి, అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మున్సిపల్ మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 20 వరకు 40 బ్యాడ్జీలతో నిరసన తెలియజేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నరసింహ, కోశాధికారి అర్వపల్లి వెంకన్న, శేఖర్, వాటర్ మెన్‌ల సంఘం అధ్యక్షుడు కుమార్, వెంకన్న, శ్రీరాములు, సోమనర్సయ్య, వెంకటేష్ ఠాగూర్, లక్ష్మి, వెంకటమ్మ, సోమలక్ష్మి, స్వరూప, విజయ, తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

ఈనెల 17న మానుకోట జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో జరగనున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రజలను కోరారు.సిపిఎం అధ్వర్యంలో చేపట్టనున్న జన చైతన్య యాత్ర గోడ పత్రిక ను స్థానిక మంగపతిరావు భవనంలో సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద బిజెపి పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ యాత్ర సందర్భంగా మానుకోట జిల్లా కేంద్రంలో జరగనున్న సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పాల్గొంటారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలవాల సత్యవతి, చింత మౌనిక,తాళ్లపల్లి రమా,నాగమణి, కె.సుజాత, ఉమా,శోభ రాణి తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన సుధాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

వడ్డెకొత్తపల్లి విద్యుత్ శాఖ లైన్ మెన్ కేశబోయిన బోజాలు- మంగమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్- శిరీష వివాహ వేడుకలకు బుధవారం మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, ఉపసర్పంచ్ మెర్గిగాడుదుల శ్రీనివాస్, బొల్లు ఉపయ్య, గుండు శ్రీనివాస్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, కేశబోయిన రామరాజు, కేశబోయిన సంధ్య యాకన్న, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి పుస్తె మట్టెలు విరాళం

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట్ట మండల కేంద్రంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కుంటి లక్ష్మి పోశయ్య గార్ల కూతురు కుంటి కల్పన వివాహానికి పుస్తె మట్టెలు బిజెపి రాష్ట్ర నాయకులు సామాజికవేత్త ముక్కెర తిరుపతిరెడ్డి బుధవారం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు విరాళంగా పుస్తె మట్టెలు అందిం చిన తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నర్మేట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్, బిజెపి మండల కార్య దర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు బీజేవైఎం మండల ప్రధాన కార్య దర్శి బైకన్ రంజిత్ కొమురవేల్లి, బూత్ అధ్యక్షుడు కుంటి శ్రీధర్, ఆంజనేయులు, బన్నీ, మధు ఢిల్లీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ప్రతినిధులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ పెద్దవంగర

మండల వాసవి క్లబ్ నూతన కమిటీని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ చైర్మన్‌గా మంచినీళ్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా మాలె మోహన్ రావు, ఉపాధ్యక్షుడిగా గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కాగా వీరిని బుధవారం వడ్డెకొత్తపల్లిలో మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు తన నివాసంలో నూతన కమిటీ ప్రతినిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ తంగెళ్లపెల్లి మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ మెర్గిగాడుదుల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమార్, ప్రధాన కార్యదర్శి గుండు శ్రీనివాస్, వార్డ్ సభ్యులు దంతలపెల్లి జనార్దన్, పల్లె మల్లేష్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయితీలను బలోపేతం చేయడానికి స్థానిక సంస్థలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని సర్పంచ్ భూక్య భారతీ అన్నారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు.గత ప్రభుత్వాల హయాంలో అన్ని రంగాలలో వెనుక బడిన గ్రామ పంచాయతీలను సుందరంగా తీర్చి దిద్దడానికి సియం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.అంతర్గత రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి, ఉప సర్పంచ్ బొబ్బా ఉపేందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పినిరెడ్డిగూడెం సర్పంచ్ నూనావత్ జ్యోతి నరసింహ నాయక్, నాయకులు మీగడ శ్రీనివాస్, బి.లక్ష్మారెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి గద్దల శోభన్ బాబు అన్నారు. బుధవారం తాను చదువుకున్న పాఠశాల పదో తరగతి విద్యార్థులకు తన సొంత డబ్బుతో పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున సమయాన్ని సద్వినియోగ చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తానని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకుమంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహారావు, రత్నం, సంతోష్ కుమార్, శ్రీనివాస్, సునిత, రాణి,గోవర్ధన్, సురేష్, రామతార, విద్యార్థులు పాల్గొన్నారు.



సోమన్న హుండీ ఆదాయం రూ.20.83 లక్షలు



నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ ఆదాయం రూ.20 లక్షల 83 వేల 388 వచ్చినట్లు ఆలయం ఈవో నందూరి రజినీ కుమారి తెలిపారు. బుధవారం ఆలయంలోని గుట్టపై గల మహా మండపంలో హుండీ ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ కే. మహేంద్ర కుమార్ పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022 నవంబర్ 22 నుండి 2023 మార్చి 15 వరకు113రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలు, ఆదాయం లెక్కించారని తెలిపారు. హుండీల ద్వారా అమెరికాకు చెందిన 34కరెన్సీ నోట్లు రాగా, వాటి విలువ 190 డాలర్లు, నాలుగు ఇతర నాలుగు దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు వచ్చినట్లు రజినికుమారి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,ధర్మకర్తలు కే.నరసింహారెడ్డి, బజ్జూరి వేణుగోపాల్, డి.యాకూబ్ నాయక్, కే.ఉప్పల్ రెడ్డి, అర్చకులు దేవగిరి రామన్న, డివిఆర్ శర్మ అనిల్ కుమార్ సూపరింటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, రాములు, శ్రీనివాస్, మహబూబాబాద్‌కు చెందిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవాట్రస్ట్ సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక అక్షయపాత్ర

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఒక అక్షయ పాత్ర లాంటిదని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అభివర్ణించారు. బుధవారం చిల్పూర్ మండలం క్రిష్టాజి గూడెంలో రూ.1.50 లక్షలు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్, జిట్టే గూడెం గ్రామాల్లోరూ. 5.20లక్షల వ్యయంతో కోట్లతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలను సర్వతోముఖాభివృద్ధిలో ఉంచేందుకు సీఎం కేసీఆర్ కృషి ఎనలేనిదని అన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతీ పనిని కూడా నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజాప్రతినిధులను అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులుఅధికారులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉద్యోగ అర్హత పరీక్షల పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓలెపాక వెంకన్నను అన్నారు. పివై ఎల్‌బిడిఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల మంది పేద వర్గాల విద్యార్థులు తమ ఆస్తుల అమ్ముకొని కోచింగ్ తీసుకున్నారని పరీక్ష రాసిన తర్వాత పేపర్ లీకేజీ అయిందంటే దానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఆస్తుల అమ్ముకొని కోచింగ్ తీసుకున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పకడ్బందీగా నిర్వహించాల్సిన పరీక్షల విధానంలో అధికారులే అక్రమాలకు పాల్పడితే కంచే చేను మేసిన చందంగా ఉందని అన్నారు. ఎన్నో ఎన్నో ఆశలతో బంగారు భవిష్యత్తు కోసం ఆస్తులు తాకట్టు పెట్టి చదువుకొని పరీక్ష రాసిన విద్యార్థి లోకానికి ఆత్మహత్యలే శరణ్యమా అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ఆందోళన కార్యక్రమం ఇంకా ఉధృతం అవుతుందని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాజు, రమేష్, వెంకన్న, రాకేష్, అభి, శ్రీధర్ పాల్గొన్నారు.

అనిమల్ బర్త్ కేర్ సెంటర్‌కు కుక్కల తరలింపు

నవతెలంగాణ-తొర్రూరు

అనిమల్ బర్త్ కేర్ సెంటర్‌కు ఇప్పటి వరకు 55 కుక్కలను తరలించామని, అందులో 50 ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్అన్నారు.బుధవారం కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు వార్డ్ ల యందు కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. వాటికి రోజు అనిమల్ బర్త్ కేర్ సెంటర్‌లోనే ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నామని, వాటికి సపరేట్ కిచెన్ కూడా ఏర్పాటు చేశామన్నారు.రోజుఐదు కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తున్నామన్నామని తెలిపారు. యానిమల్ బర్త్‌కేర్ సెంటర్లో 20 కుక్కలు ఉండేదాకా షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. కుక్కల బారి నుండి ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన నాయకులు

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలానికి ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాణా ప్రతాప్‌ను మండలంలోని వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు వేరువేరుగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాకయ్య టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాలాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్, కాగా సర్పంచులు,ఎంపీటీసీలు వివిధ ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల ముఖ్య నేతలు ఎస్సైగా విధులు చేపట్టిన రోజు నుండి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాణా ప్రతాప్ శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


నవతెలంగాణ-తొర్రూర్ రూరల్


తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం జిల్లా క్యాలెండర్ ను బుధవారం తొర్రూరులో ఆల్ ఇండియా ఓబిసి-బీసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ కులాలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో ఎదగాలని, బీసీలు ఐక్యంగా ఉంటే విజయం సాధించవచ్చన్నారు.పాలక వర్గాలు బీసీలను అణగదొక్కే కుట్రలను తిప్పిగొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రవెంకటేశ్వర్ల గౌడ్, జిల్లా నాయకులు లింగాల నర్సయ్య గౌడ్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు ఆకుతోట సోమ నరసయ్య, సీనియర్ జర్నలిస్ట్ చీకటి వీరన్న గౌడ్, పులి శోభన్ గౌడ్,బండారు జంపయ్య గౌడ్, ఆకుతోట సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశామని సేవాలాల్ సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహాన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువుకునే ప్రతి విద్యార్థి దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. 10 పరీక్షల్లో పదికి పది సాధించి ప్రతిభ కనబరిచే విద్యార్థిని, విద్యార్థులను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలను అందిస్తామని తెలిపారు. పరీక్షలు అంటే భయం వద్దని పరీక్షలు అంటే ఇష్టంగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా నాయకులు ధరావత్ ప్రకాష్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని మూడు సంవత్సరాలలో 100 మస్టర్ల కంటే తక్కువ హాజరు కలిగిన గైర్హాజరు ఉద్యోగులకు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైన్స్ రెస్క్యూస్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరయ్యారు. కౌన్సిలింగ్‌కు 73 మందిని పిలవగా 47 మంది హాజరయ్యారు. హాజరైన కార్మికులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఉద్యోగం యొక్క ప్రాధాన్యత, డబ్బు అవసరాలు అధికారులు వివరించి, కుటుంబ సభ్యులు కార్మికులను విధులకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని కోరారు. కార్మికులు చెప్పిన ఆరోగ్యపరమైన విషయాలను డాక్టర్ రవికుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, ఎజియం ఎస్. జోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర, తుకారం, సీనియర్ పిఓ శ్యాం ప్రసాద్, టీబీజీకే సీనియర్ నాయకులు ఏబూసి, ఆగయ్య, ఏఐటీయూసీ నాయకులు మోటపలుకుల రమేష్, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

చల్ల నారాయణరెడ్డి పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన రాసకొండ రాజయ్య కుమార్తె గౌతమి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి గౌతమి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. అనారో గ్యంతో బాధపడుతున్న పెద్దపెల్లి సమ్మయ్యను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ ఆకుల చంద్రశేఖర్, అయిత వీరారెడ్డి, వెంకటరాజం, చిన్న గట్టు, ఓదెలు ఉన్నారు.

రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే...

- కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో రావడం ఖాయమని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ గండ్ర సత్యనారాయణరావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని రూపిరెడ్డిపల్లి, చెన్నాపూర్, దామరంచపల్లి గ్రామాలల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు యిప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యాత్రలో ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు అందించారు.



అనంతరం మాట్లాడుతూ..

తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో కమిషన్లు తీసుకుని బాగుపడ్డది కేవలం ఒక్క కేసీఆర్ కుటుంబమే అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే భూకబ్జా, అక్రమాలు చేసి వందల కోట్ల రూపాయలు సంపాదించుకున్నాడని, తనకు ప్రజలే వందల కోట్ల ఆస్తి అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎన్ని కోట్లు ఖర్చు చేసినా భూపాలపల్లి ప్రజల చేతిలో చిత్తుగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి చేరిన జగ్గయ్యపేట గ్రామ కారోబార్ వీరబ్రహ్మం, చెన్నాపూర్ గ్రామ టీఆర్ఎస్ వార్డు సభ్యుడు మొగిలి, ఇతర టీఆర్ఎస్ నాయకులు. జగ్గయ్యపేట గ్రామ కారోబార్ పొనుగోటి వీరబ్రహ్మం, చెన్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యుడు వట్టపల్లి మొగిలి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి గండ్ర సత్యనారాయణ రావు కండువా కప్పి ఆహ్వానించారు. యాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు గూటోజు కిష్టయ్య, కనకం రమేష్, పత్తి తిరుపతి, బానోత్ రవీందర్, సూరం వీరేందర్, మేకల భిక్షపతి, గండి తిరుపతి, ముదుతనపెల్లి శంకరయ్య, కౌడగాని తిరుపతి, తనుగుల రాము, మొట్టే కిరణ్ పటేల్, నాగపురి శంకర్, తోట రఘు, మంచుపెల్లి రవి, నాగపురి మొగిలి, ముదుతనపల్లి రాజు, అల్లం రాజు, నాగపురి తిరుపతి, డోకుల రాజేందర్, వేల్పుగొండ రవి, అల్లే దేవేందర్, వన్నాల శ్రీను, కూతురు దేవేందర్, ఆలేటి రాజు, కార్యకర్తలు ఉన్నారు.



హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీకేజీ కుంభకోణం పై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికే పల్లె నిద్ర


- మండల ప్రత్యేక అధికారి అప్పయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య తెలిపారు. ఎంపీవో శ్రీధర్, ఏపీవో అనిల్, పంచాయతీ సెక్రటరీ చందులాల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్థానిక సర్పంచ్ జాజ చంద్రం అధ్యక్షతన మంగళవారం రాత్రి తాడ్వాయి మండలం బీరెల్లీ గ్రామపంచాయతీలో పల్లె నిద్ర చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు బుధవారం బీరెల్లీ, రంగాపూర్ గ్రామ పంచాయతీలో అంగన్వాడి సెంటర్‌లు పాఠశాలలు,



పల్లెదవకానులను (సబ్ సెంటర్లు) పర్యవేక్షించారు. మారుమూల గ్రామాలలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. బీరెల్లి హైస్కూల్లో విద్యార్థులు 100శాతం 10/10 జీపీఏ సాధించాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధి వీధి వీధిలో తిరుగుకుంటూ మంచినీటి సమస్య, విద్యా వైద్య అనేక సమస్యల గురించి పరిశీలించారు. బీరెల్లీ పెద్ద చెరువు పూడికతీత పనులు తదితర అంశాల గురించి గ్రామసభలు చర్చించారు. సందర్భంగా ప్రత్యేక అధికారి అప్పయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు పల్లెనిద్ర నిర్వహించి సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ ఏపీవో అనిల్ సర్పంచ్ సెక్రటరీలు చందులాల్, భార్గవ్ ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని దుబ్యాల గ్రామంలో బుధవారం పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివద్ధి చెందుతూ క్షేమంగా ఉండాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ , ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్ గౌడ్ ,స్థానిక సర్పంచ్ బిల్ల కంటి ఉమేందర్రావు స్థానిక ఎంపీటీసీ బిక్కినేని అనిత సంపత్ రావు, టేకుమట్ల ఎంపీటీసీ ఆది సునీత రఘు, సర్పంచులు నల్లబెల్లి రమా రవీందర్, ఉద్ద మారి మహేష్ యాదవ్, పండుగ శ్రీనివాస్, చదువు మధుర మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా మరిన్ని సేవలు

- పెద్దపల్లి డివిజన్ సీనియర్ పోస్ట్ మేనేజర్.శ్రీనివాస్
- బ్యాంక్ సేవలు విస్తృతంగా ప్రచారం చేయాలి : సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా మరిన్ని సేవలు అందించనున్నట్టు పెద్దపల్లి డివిజన్ సీనియర్ పోస్ట్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. మహాదేవపూర్ ప్రాంతీయ తపాలా కార్యాలయం ఆవరణలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ గ్రామీణులకు అందిస్తున్న సేవలు,ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత సేవలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అంబట్ పల్లి కి చెందిన లబ్దిదారుడి కుటుంబానికి రూ.2లక్షల విలువైన భీమా పాలసీ చెక్కును ప్రజాప్రతినిధులు అందజేశారు. గ్రామీణులకు బ్యాంకింగ్ సేవలు మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి తేవాలనే సదుద్దేశ్యంతో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ బయోమెట్రిక్ ఆధార్ బేస్డ్ డిజిటల్ సర్వీసెస్ బీపీఎంల ద్వారా అందిస్తుందని అన్నారు. పోస్ట్ ఆఫీస్ అంటే ఉత్తరాల బట్వాడా మాత్రమే కాదని ఎస్‌బీ అకౌంట్ల ద్వారా ఈజీఎస్(ఉపాధి హామీ),పీ ఎం కిసాన్ సన్మాన్ నిధి, ఆసరా పింఛన్లు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల బ్యాంకింగ్ సదుపాయాలు పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన సదుపాయం ఉంటుందని అన్నారు. టాటా బజాజ్ పాలసీతో ప్రమాద భీమా పొందొచ్చన్నారు. డిజిటల్ దుకాణదారుగా మర్చంట్ యాప్ ఉపయోగపడుతుందని, మొబైల్ ఫోన్ పేటిఎం/ఫోన్ పే కంటే చౌకైన ధరలో సేవలు పొందవచ్చని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్గివుండాలని అన్నారు. గ్రామీణ కూలీలు, పేదలు, వ్యవసాయదారులకు మేలు చేసేలా ఇండియా పోస్ట్ బ్యాంక్ సేవలు ఉన్నాయని అన్నాడు. తమతో పాటు గ్రామ పంచాయతీ కార్మికులకు బీమా చేయిస్తామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. కరోనా కాలంలో టాటా సాయం మరువలేనిదని అన్నారు. పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సేవలు విస్తతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ ఎనమాంద్ర వామన్ రావు,సబ్ పోస్ట్ మాస్టర్ రాజ్ కుమార్, పోస్టల్ అధికారులు, వివిధ గ్రామాల బీపీఎంలు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, శ్రీ షిరిడీ సాయి బాబా దేవస్థానం ఛైర్మెన్ మెరుగు లక్ష్మణ్, నాయకులు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

18న వేలం : సర్పంచ్ శ్రీపతి బాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వార్షిక జాతర-2023కు గాను ఈనెల 18న ఉదయం 11గంటలకు మహాదేవపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ శ్రీపతి బాపు, మందరగని దేవస్థానం అర్చకులు నవీన్ తెలిపారు. కొబ్బరికాయలు,పూజా సామగ్రి-లడ్డు పులిహెూర ప్రసాదం అమ్ముకొనుటకు రూ.10వేలు ధరావత్తు సొమ్ముగా, టెంట్ హౌస్, వంట పాత్రలు సప్లైకి, లైటింగ్ అండ్ సౌండ్ సిస్టమ్‌కు రూ.2వేలు ధరావత్తు సొమ్ముతో సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ధరావత్తు సొమ్ము నగదు జమతో పేర్లు నమోదు చేసుకోవాలని, బహిరంగ వేలం ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జ్ రామమోహన్‌రెడ్డి

నవతెలంగాణ- ములుగు

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ ములుగు లో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి డి రామ మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. ప్రతి పౌరుడు ఉదయం నుంచి రాత్రి పడుకునే వరకు వినియోగదారుడే మనకు నిత్యజీవితంలో ఎదురయ్యే కనీస అవసరాల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వేచ్ఛత, ధర, ప్రమాణంలకు హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం చేశారన్నారు. బయట తినే ఆహారంలో నాణ్యత లేకపోతే ఫుడ్ ఇన్స్పెక్టర్‌ని సంప్రదించాలని, కాలం చెల్లిన మెడిసిన్స్ ఉంటే మీ దగ్గరలో ఉన్న డ్రగ్ ఇన్స్పెక్టర్‌ని సంప్రదించాలన్నారు. వినియోగదారునికి ఎలాంటి సమస్యలు ఉన్న సమీప వినియోగదారుల ఫోరంలో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్డబ్ల్యూఆర్ఎస్ అండ్ జెసి ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ ఐ శారద, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



అభివృద్ధికి రూ.1.30కోట్ల నిధులు మంజూరు

- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాను పంపిన ప్రతిపాదనలు మేరకు మంథని నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం డిఎంఎఫ్టి నిధులు కోటి రూపాయలు, ఎస్ డి ఏఫ్ కింద రూ.30 లక్షలు మంజూరైనట్లు జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని అయ్యప్ప టెంపుల్, అంబెద్కర్ భవనం,కమ్యూనిటీ హాల్ ఇతర పనులు రోడ్డు గ్రామాలు కలుపుకొని కోటి రూపాయలు మంజూరు కాగా ఎస్డిఏఫ్ కింద అడవి సోమన్ పల్లి, గుంజపడుగు, ముత్తారం మూడు గ్రామాలకు వైకుంఠ రథములు,పీజర్, రూ.30 లక్షలు మంజూరైనటు తెలిపారు. మంథని పట్టణంలోని అంబెద్కర్ భవన్ వద్ద కమ్యూనిటి హాల్ నిర్మాణం కొరకు రూ. 10 లక్షలు, అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కమ్యూనిటి హాల్ నిర్మాణం కొరకు రూ.10లక్షలు, అయ్యప్ప ఆలయం (మంజునాథ నిలయం) టు ఆర్ అండ్ బి రోడ్డు వరకు సీసీ రోడ్డుకు రూ.3 లక్షలు, మంథనిలోని మహావది సత్యనారాయణ ఇంటి నుంచి సైకంపల్లి రవి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణంకు రూ.15లక్షలు, ఎమ్మెల్యే ఆఫీస్ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఎలక్రీకల్ పనులకు రూ.2లక్షలు. అడవి సోమన్ పల్లి గ్రామంలో పాగే కిష్టయ్య ఇంటి నుంచి జనగామ సమ్మయ్య ఇంటి వరకు సిసి రోడ్డుకు రూ.4లక్షలు గుంజపడుగు గ్రామంలో ఇంటర్నేషనల్ సిసి రోడ్లకు రూ.4 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. ముత్తారంలోని ఖమ్మంపల్లి గ్రామంలో సోమిశెట్టి పెద్ద వెంకటేశం ఇంటి నుంచి పోచమ్మ ఆలయం వరకు సిసి రోడ్డుకు రూ.4 లక్షలు, రామగిరిలోని పన్నురు గ్రామంలో భూదారపు శంకర్ ఇంటి నుంచి వాగు వరకు సిసి రోడ్డుకు రూ.4 లక్షలు, బుధవారం పేట గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.4లక్షలు. లదనపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు రూ.3 లక్షలు, కమాన్ పూర్ లోని జులపల్లి గ్రామంలో ఎల్లమ్మ ఆలయం వద్ద కమ్యూనిటి హాల్ నిర్మాణం కొరకు రూ.5లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. లింగాల నాగారంలో పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటికీ రూ.5 లక్షలు, పెరపల్లి ఎస్సి కాలనిలో కమ్యూనిటి హాల్‌కు రూ.5 లక్షలు, కమాన్ పూర్ ఆదివరహాస స్వామి ఆలయానికి వెళ్లే దారిలోని పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటి నిర్మాణం కోసం రూ.5లక్షలు, రొంపికుంట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం రూ.4లక్షలు, గొల్లపల్లి గ్రామంలో మైన్ టు గ్రేవ్ యార్డ్ వరకు సిసి రోడ్డు రూ.4లక్షలు, గుండారం గ్రామంలో సిసి రోడ్డుకు రూ.4 లక్షలు, పాలకుర్తిలోని కన్నాల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం కమ్యూనిటి హాల్ నిర్మాణం రూ.5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

వధువరులకు ఆశీర్వచనాలు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో రవీనా,అక్షయ్‌ల వివాహం బుధవారం జరిగింది. వధువరులను జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, సర్పంచ్‌లు శనిగరపు రమేష్, రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు అస్తవ్యస్తం... ఆదమరిస్తే అంతే...!

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో చల్వాయి నుండి లక్నవరం పర్యాటక కేంద్రానికి వెళ్లే ఆర్అండ్ రహదారి గుంతల మయం కావడంతో లక్నవరం పర్యాటకులు తరచూ ప్రమాదానికి లోనవుతున్నారు. గత సంవత్సరం పర్యాటకుల సౌకర్యార్థం నిర్మించిన ఈ రహదారి లక్నవరం పర్యాటక కేంద్రం సమీపంలో ఎత్తు వంపులు మూల మలుపులు వద్ద బీటీ రోడ్డు దెబ్బతింది. దీంతో వాహనాలు స్కిడ్ అయి ప్రమాదాలు తలెత్తుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రహదారి వెంట గతంలో తవ్విన బీటీకి సంబందించిన రాళ్లు తొలగించలేదు.

దీంతో వాహనాలు స్కిడ్ అవుతున్నట్టు వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత గుత్తేదారు నాణ్యత లోపాలతో రహదారి నిర్మించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు



అభిప్రాయపడుతున్నారు. అధికార యంత్రాంగం కూడా రహదారులను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ సమస్యను మరింత జటిలం చేస్తున్నారని పేర్కొంటున్నారు. సంబంధిత గుత్తేదారు అధికార పార్టీ నాయకుడు కావడం వల్ల పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. అధికారులు కూడా పదేపదే చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుత్తేదారుతో బాధ్యతగా మరమ్మత్తు పనులు చేయించాలని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు, పర్యాటకులు. ప్రయాణికులు కోరుతున్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులను ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీలో బుధవారం ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులను తనిఖీ చేశారు. మూడు రోజుల్లోగా మిగతా పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పంచాయతీ కార్యదర్శికు, సర్పంచ్‌కు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణిబాయ్ రామారావు అధ్యక్షతన జరిగిన వారాంతపు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధి హామీ పథకం కింద 100మంది కూలీలు పనులలో పాల్గొనేటట్లు కూలీలకు ఉపాధి హామీ పనుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా జాబ్ కార్డుకు ఆధార్ సీడింగ్ కాకుంటే వివరాలు వెంటనే మండల కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉపాధి హామీ పనిలో పాల్గొన్న కూలీల హాజరును ప్రతిరోజు రెండు సార్లు తమకు కేటాయించిన మొబైల్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. నర్సరీలలో మొక్కలకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో తప్పనిసరిగా వనసేవకుల ద్వారా నీటిని పట్టించాలని సూచించారు. గత సంవత్సరం హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా వారానికోసారి నీటిని పట్టి మొక్కలు చనిపోకుండా కాపాడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ రమేష్, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

లాభాదాయకమైన అయిల్ పామ్ సాగు చేయాలి

నవతెలంగాణ -భూపాలపల్లి డెస్క్

మండలంలోని పోలరం గ్రామ శివారులోని ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతుల చేనులను మండల వ్యవసాయ అధికారి సతీష్ పరిశీలించారు. ఆయిల్ ఫామ్ లో అంతర పంటలుగా మొక్కజొన్న,కూరకాయలు, పప్పు దినులు వేసుకోవాలని రైతులను సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో బోర్వెల్ సదుపాయం ఉండి నీరు నిలువ ఉండకుండా, ఇంకిపోయే స్వభావంగల నెల ఉండి, చేనుకు దారి సదుపాయం ఉండి, ఆయిల్ ఫామ్ పంట వేయడానికి ఆసక్తి ఉన్న రైతులు రైతు వేదికల్లో ఏఈఓ కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కరానికి రూ.11400 ఆయిల్ ఫామ్ మొక్కలను 90శాతం సబ్సిడీపై రూ.1140, ఎకరానికి ఒక లక్ష విలువ చేసే డ్రీప్ పరికరాలను రూ.15000 లోపు అందిస్తారని తెలిపారు. మార్చి 18 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏవో సతీష్ తెలిపారు.

పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు !

> రోడ్లపైనే ఇష్టారాజ్యంగా మద్యం దుకాణాలు !
> ప్రోత్సహిస్తున్న బ్రాంది షాప్ యజమానులు !
> ఎంఆర్‌పీ కన్నా అధిక రేట్లు, పట్టించుకోని ఎక్సైజ్ శాఖ !

నవతెలంగాణ-చిట్యాల

రోడ్లపైనే పుట్టగొడుగుల వెలుస్తున్న బెల్ట్ షాపులతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు చిట్యాల మండలంలోని చల్లగరిగ ,చిట్యాల మండల కేంద్రంలోని బెల్ట్‌షాపులో నిదర్శనం. చిట్యాల మండలంలో సుమారు 250పైన బెల్ట్ షాపులు నడుస్తున్నాయని సమాచారం. వైన్ షాపు యజమానులే బెల్ట్‌షాప్ యజమానులకు అధిక రేట్లకు మద్యాన్ని విక్రయించి అక్రమ కల్తీ మద్యాన్ని నడిపిస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి. ప్రభుత్వ లైసెన్సు వైన్ షాపుల్లో ఎమ్మార్పీ బోర్డులు ఏర్పాటు చేయకుండా క్వార్టర్ పై 15 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యంబాబులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిపిన



ప్పటికీ మామూళ్లు వసూలు చేస్తూ వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనిని నియంత్రించాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం. సమయపాలన లేకుండా మద్యాన్ని విక్రయించడం వల్ల ఎంతోమంది యువత మద్యానికి బానిసై అనారోగ్యం పాలై మత్యువాత పడుతున్న ఘటనలు ఉన్నాయి. వారి కుటుంబాలు రోడ్డున పడడానికి బెల్టు షాపులే కారణమని మహిళ ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. చల్లగరిగే చిట్యాల మండల కేంద్రాలో వైన్ షాపులు బెల్ట్ షాపులు రోడ్ల పై ఉండడం వల్ల మద్యం ప్రియులు తమ వాహనాలను రోడ్లపైనే ఇష్టారాజ్యంగా నిలుపుతున్నారు. దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇటీవల బెల్టు షాపులలో తీవ్ర గొడవలు జరిగిన ఘటనలు లేకపోలేదు. మద్యం సేవించిన మత్తులో కొంతమంది మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జిల్లా ఎక్సైజ్ శాఖ జిల్లా కలెక్టర్ స్పందించి బెల్ట్ షాపలను నియంత్రించి అక్రమ కల్తీ మద్యాన్ని అరికట్టాలని బెల్టు షాపులను నియంత్రించాలని మహిళా సంఘాలు వేడుకుంటున్నాయి. ఇదే విషయమై ఎక్సైజ్ సీఐని ఫోన్‌లో సంప్రదించగా అధిక రేట్లకు విక్రయిస్తున్నారని తమ దృష్టికి రాలేదని, అధిక రేట్లు అమ్మితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలపడం గమనార్హం.

బ్రహ్మణపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లిగ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ మాదిగ, ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడుగా అంబాల వెంకటేష్, ఉపాధ్యక్షుడు అంబాల పూర్ణచందర్, కార్యదర్శిగా ఎనగందుల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా అంబాల సంతోష్, గ్రామ కోశాధికారిగా పేట శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 4న తెలుగు రాష్ట్రాలలో జాతీయ రహదారుల దిగ్బంధం చేయడానికి సన్నద్ధం కావాలని కోరారు. జరుగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథన రవితేజ, కొలుగూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి పరీక్ష ప్యాడులను, పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోతే రాజుకుమార్, ఉపాధ్యాయ బృందం కవిత, సంతోష్, అభి పాషా, విజయలక్ష్మి, గ్రామస్తులు చంద్రమౌళి, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన మాజీ కూడా చైర్మన్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి బుధవారం కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి వెళ్లి ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ప్రావీణ్యని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఖాళీ అవుతున్న కాంగ్రెస్...

చోద్యం చూస్తున్న పార్టీ పెద్దలు

నవతెలంగాణ-సంగెం

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా మారిందని ఒక్కొక్కరుగా పార్టీ విడిచి వెళుతుంటే పార్టీ పెద్దలమని చెప్పుకుని తిరిగే నాయకులు మాత్రం చోద్యం చూస్తున్నారని కార్యకర్తలు మండిపడుతున్నా రు. పార్టీ మారుతున్న తరుణంలో పార్టీ మారిన వ్యక్తుల మీద ఏదో కుంటి సాకు చెప్పి అందుకోసమే పార్టీ మారిండని చెప్పడమే తప్ప, లోతుగా వెళ్లి ఎక్కడ తప్పు జరిగింది? ఏ విధంగా సరిదిద్దుకోవాలనేటువంటి పరిస్థితి పార్టీ పెద్దలకు లేదని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. పార్టీ మారింది ఒక్కడే కదా పోనీ అనే నానుడితో ఒక్కొక్కరిని సాగనంపుతున్నారు. దాదాపుగా కొన్ని ఊళ్లలో ప్రస్తుతానికి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. మండలంలో కార్యకర్తలు అసంతృప్తిగా ఉండి పార్టీ కోసం పనిచేసే స్థితిలో లేరు. నాయకులమని చెప్పుకునే పెద్దలు కనీసం గ్రామాలలో కార్యకర్తలకు భరోసా కల్పించకపోగా ఎవరిపనిలో వాళ్లే నిమగ్నమై పార్టీని విస్మరిస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి,తన జీవిత కాలాన్ని సైతం పార్టీ సేవలకు వినియోగించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల రవీందర్ గౌడ్ ప్రథమ వర్ధంతి ఇటీవల నిర్వహించగా కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి గానీ, గతంలో ఉన్న పార్టీ పెద్దలుగాని ఎవరు హాజరు కాకపోవడం కార్యకర్తలు విస్మయానికి గురయ్యారు. అంత పెద్ద నాయకుడినే మర్చిపోయిన పార్టీ పెద్దలు మమ్మల్ని ఇంకేం పట్టించుకుంటారనే ఒక అభద్రతాభావంలో ఉన్నారు. గతంలో మాదిరిగానే ఎన్నికల నాటికి ఎవరి దారి వాళ్లు చూసుకుని పార్టీపెద్దలు కనబడకుండా పోతారేమోనని భయం.పార్టీలు మారిన వారికి మండల అధ్యక్ష పదవి ఇస్తారా? అనేది ఒక కారణమైతే, నియోజకవర్గ ఇంచార్జి అనే నాయకుడు ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకోకపోవడం మరో కారణం, అనేక కారణాలతో మండలంలో కాంగ్రెస్ ఖాళీ అవుతున్నదనేది నిజం. ఇప్పటికైనా పెద్దలు సరిదిద్దుకుంటే మంచిదని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కనకం వెంకట్‌కు కళా జ్యోతి అవార్డు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధి మంగళపల్లి గ్రామానికి చెందిన కనకం వెంకట్ కు రాష్ట్ర మహిళా సేన సేవాసమితి ఆధ్వర్యంలో కళా జ్యోతి అవార్డు లభించింది ఉగాది పురస్కారాల్లో భాగంగా వెంకట్ కళా రంగంలో చూపిస్తున్న ప్రతిభను గుర్తించి బుధవారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో రాష్ట్ర మహిళా సేనా సమితి అధ్యక్షురాలు సంధ్యాలక్ష్మి సామాజిక సేవకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిలు అందించారు వెంకట్ కు కళా జ్యోతి అవార్డు రావడం పట్ల పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎంపీపీ కందగట్ల కళావతినరహరి

నవతెలంగాణ-సంగెం



కూలీలకు క్రమం తప్పకుండా పనులు కల్పిస్తూ ఉపాధిహామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ కందగట్ల కళావతినరహరి అన్నారు. మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పనులపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసే కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం ఉచితంగా అందించిన సిమ్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొమురయ్య, ఏపీవో లక్ష్మి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, టీఏలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని చింతనెక్కొండలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ గటిక సుష్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి పలు సంక్షేమ ప థకాలను అమలు చేస్తున్నదని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, యంపిటిసి సుభాషిణి,పంచాయతీ కార్యదర్శి సరిత స్థానికులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

కో-ఆప్షన్ సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ మహమ్మద్

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లోని ఖబరస్థాన్, ఈద్గా ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బుధవారం హైదరాబాదులో ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు కో-ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రాజ మహమ్మద్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మొహిబుద్దిన్, టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా మైనారిటీ శాఖ అధ్యక్షులు ఎండి నైముద్దీన్ మర్యాదపూర్వకంగా మైనార్టీ మంత్రిని కలిశారు. అనంతరం పలు డిమాండ్లతో కొన్న వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై మంత్రి స్పందించి నిధులు కేటాయిస్తానని హామీఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైన్‌పాక మజీద్ సదర్‌సాబ్ అహ్మద్, హైదర్, అక్బర్, అజ్మత్ పాల్గొన్నారు.

గ్రూప్-1 పేపర్ లీకేజీ ప్రభుత్వ వైఫల్యమే

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ పేపర్ లీక్ కావడంతో నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని, ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏ పోటీ పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రూప్-2 పేపర్లో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొందని, ఇప్పటివరకు నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం ఏ ఒక్క రోజు ఆలోచించలేదని మండిపడ్డారు. టీఎస్పీఎస్సి చైర్మన్ వల్లనే ఇలాంటి సమస్యలు జరుగుతున్నాయన్నారు. దానికి బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని, ఉద్యోగులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించి లీకేజీకి కారణమైన దుండగులపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఐనవోలు

మండలం నందనం గ్రామంలో బుధవారం మూలమలుపు వద్ద ట్రాక్టర్ హఠాత్తుగా అడ్డురావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే సతుపల్లి ఉప్పస్వామి(48) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఇల్లంద గ్రామానికి చెందిన సతుపల్లి ఉప్పస్వామి నందనంలోని బంధువుల ఇంటికి ఎల్లమ్మ పండుగకి వెళ్లి అకాల మరణం చెందాడు. మృతునికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉంది. ఎస్సై జీ.వెంకన్న కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



వినియోగదారులు హక్కులపై అవగాహన ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్సవ కోట



నవతెలంగాణ-వరంగల్

ప్రజల వినియోగదారుల హక్కులు, చట్టంపై ప్రజలు చైతన్యవంతులు కావాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్సవ కోట అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2023 పురస్కరించుకొని జిల్లా వినియోగదారుల సమాచార జిల్లా పౌరహక్కుల అధికారి గౌరీశంకర్ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్సవ కోట మాట్లాడుతూ వినియో గదారుడు ఏదైనా వస్తు సామాగ్రి కొనుగోలు చేసిన పుడు నాణ్యత ప్రమాణాల ను చూసుకొని కొనుగోలు చేసిన దగ్గర బిల్‌పొంది నష్టయితే వస్తువులో నాణ్యత లోపాలపై వినియోధాలు హక్కుల ప్రకారం ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. నష్టాన్ని ధృవ పత్రాలను బిల్లులను ఐదు సెట్లు జిరాక్స్ తయారుచేసి ఫిర్యాదు దరఖాస్తు జతపరచాలని ఏ మేరకు నష్టపరిహారం కోరుతున్నాము లేదాకొత్తవస్తువుకావాలో రాయాలని ఫిర్యాదు వివరాలను పేర్కొంటూ లీగల్ మె ట్రాలజీ, ఫుడ్ ఇన్స్పెక్టర్, డ్రగ్‌ఇన్స్పెక్టర్, ఆర్టీసీ టెలిఫో న్ విద్యుత్ శక్తి అధికారి మున్సిపాలిటీ అధికారి గ్రామ పంచాయతీ అధికారి కలెక్టర్ జిల్లా పౌరసరఫరాధి కారి వారికి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. తూనికల కొలతలు మోసాలు, తక్కువ కొలవడం, నాణ్యత లేని వస్తువులు, మందులు ఎక్కువ లాభం కొరకు అమ్మడం కల్తీ చేసిన తిను బండారాలు నాణ్యత లేకుండా చేయడం, భద్రత కోసం వినియోగ వస్తువులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం, బ్లాక్ మార్కెటింగ్ వస్తువులు సరుకులు సమృద్ధిగా ఉన్న వ్యాపారస్తులు వాటిని అక్రమంగా నిలువ చేసే కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలను అమ్మి సొమ్ము చేసుకోవడం, ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువులు వాహనాలు అమ్మిన తర్వాత నిరంతర సేవలు అందించక పోవడం, వినియోగాలు కొనుగోలు చేయడంలో ఎదుర్కొంటున్న సమస్యల నుండి రక్షించబ డాలంటే వాడు తమ బాధ్యతలను హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రతన్ సింగ్ స్టేట్ ప్రెసిడెంట్ జిల్లా వినియోగదారుల సమాచార అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమ్మడి జిల్లా వినియోగదారులకు కోఆర్డినేటర్ కోడిమల శ్రీనివాస్, సామాజిక వేత్త దామోదర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అమత, విజిలెన్స్ సెక్రెటరీ ఈగ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల చైతన్యవంతానికే క్రీడోత్సవాలు : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం



మహిళలు ఉత్సాహంగా, చైతన్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొ మహిళా క్రీడోత్సవాలు ఏర్పాటు చేశామని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని క్రీడలలో పాల్గొన్న మహిళలందరికీ ఎమ్మెల్యే, జడ్పీ లీడర్ పెద్దిస్వప్న చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఆటల పోటీల్లో 5 వేల మంది మహిళలు పాల్గొనగా ప్రస్తుతం 8000 పైచిలుకు మహిళలు పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహిళా క్రీడోత్సవాలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఖానాపురం మండలం నుండి 850 మంది మహిళలు పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి మాత్రమే కాకుండా ఆటల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళను విజేతలుగా ప్రకటించారు. మహిళలు బయటకు వచ్చి పోటీలలో పాల్గొన్నప్పుడే వారు గెలిచారని తెలిపా రు. స్నేహపూర్వక వాతావరణంలో ప్రతి ఒక్కరు పోటాపోటీగా తలపడి బహుమతులు గెలుచుకున్న ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.నర్సంపేట ప్రాంతం మహిళా క్రీడోత్సవాల స్ఫూర్తితో మహి ళలు మరింత చైతన్యవంతమ య్యారని అన్నారు. అనంతరం మండలానికి విడుదలైన సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, జెడ్పీటీసీ బత్తిని స్వప్నశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ రామసహాయం ఉమా ఉపేం దర్‌రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాస ప్రవీణ్ కుమార్, సర్పంచ్లు గొర్రె కవితారవి, వల్లెపు సోమయ్య, భూక్య వెంకన్న, సుమన్, ఐలయ్య, భూసరమా అశోక్, ఎంపీడీవో సుమనవాని, ఏపిఎం సుధాకర్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

నవతెలంగాణ-నర్సంపేట



బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు కోరారు. బుధవారం ఈనెల 17 నుంచి 29 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లను దోచిపెట్టాడన్నారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనెలను వంటి నిత్యావసర ధరలను పెంచిందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను ప్రయివేటు కంపెనీలకు కట్టబెడుతున్నారని, దేశంలో ఒక శాతం ఉన్న కార్పొరేటర్ వద్ద 40 శాతం సంపద పోగుపడిందని తెలిపారు. దేశ సంపద కార్పొరేటర్ల పరం కాగా నిరుపేదల బ్రతులు మరింత దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ఎత్తేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపన్నుతుందని విమర్శించారు. కార్మికుల చట్టాలను సవరణ చేశారని, విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి పెంచుతున్నారన్నారు.

రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తు న్యాయ వ్యవస్థను తన ఆధీనంలో తీసుకొచ్చుకొనేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ప్రజలను చైతన్యవంతులను చేసి పోరాటాలు చేపడుతుందని తెలిపారు. 17న వరంగల్‌లోని అజాం జాహిం గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రారంభ సభకు అధిక సంఖ్యలో కదిలొచ్చి ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, బుర్రి ఆంజనేయు లు, కత్తిప్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, శాఖ కా ర్యదర్శులు ఎండీ. ఫారిదా, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, సింగారపు బాబు, జగ న్నాధం కార్తీక్, ఉదయగిరి నాగమణి,కలకోటి అనిల్, యాకలక్ష్మి, నర్సింహా రాములు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు షురూ..



నవతెలంగాణ-రాయపర్తి

ఇంటర్మీడియట్ విద్యార్థులకు బుధవారం నుండి పరీక్షలు మొదలయ్యాయి. నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ బాల బాలికల పాఠ శాల/కళాశాలలో పరీక్ష కేంద్రం నిర్వహించగా 260 పరీక్షరాసే విద్యార్థులకు గాను 246 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల కు పరీక్ష కేంద్రంలో తాగు నీరు, తదితరసదుపా యాలు కల్పించారు. ఉదయం 9 గంటలకు మొదలైన పరీక్ష మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుంది. నిమిషం ఆలస్యమై నా విద్యార్థులను సెంటర్లలోకి అనుమతిం చబడదు అనే నిబంధన ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగులపై సరైన సమయానికి పరీక్ష కేంద్రానికి విచ్చేశారు. విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని అధికారులు పేర్కొన్నారు.

పర్వతగిరి : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.మండల కేంద్రంలో ప్రధా నంగా రెండుపరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో 197 మంది, మోడల్ స్కూల్లో 163 మంది విద్యార్థులకు సెంటర్లు ఏర్పాటు చేశారు. సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ముగ్గురు స్టూడెంట్లు హాజరు కాలేదని, ఎనిమిది మంది ఇన్విజి లెటర్లతో పరీక్ష నిర్వహిస్తున్నట్లు పరీక్షల నిర్వహణ అధికారి తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై డి. దేవేందర్ తెలిపారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనంకొండపశ్చిమ నియోజకవర్గం 9వ డివిజన్ పరిధిలో న్యూ రాయపుర ప్రాంతంలో డివిజన్ నాయకులు మాడగాని మనోహర్ ఆధ్వర్యం లో ఇంటింటికి టిడిపి కార్యక్రమం ప్రారంభించారు. టిడిపి హయంలో జరిగిన పలు పలు అభివృద్ధి కార్య క్రమాలు, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ గుర్తు చేస్తూ ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా రహీమ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోనే అన్నివర్గాల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా పురోగతి సాధించారన్నారు. తదితరులు ఉన్నారు. కూడు, గూడు, నీడఅనే నినాదంతో స్థాపిం చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఇంటిని టిడిపి కార్యక్రమం ప్రజలనుండి మంచి స్పందన వస్తుం దని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కా ర్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా రహీమ్ పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యులు మాడగాని మనోహర్‌తోపాటు నాయకులు బర్ల యాకూబ్, తోట రమేష్, అనిశెట్టి సతీష్, రవీందర్ గుప్తా, బిట్ల రంజిత్ తదితరలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని స్వర్గీయ ఎన్‌టీఆర్ టీడీపీని స్థాపించి 9 నెలల కాలంలో అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత తారక రామారావు అని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అడుప నరసింహా రావు అన్నారు. మండల పరిధిలోని ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి ,ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసిమహిళలకు ఆస్తి హక్కు కల్పించి, ప్రజల ముంగింట్లో ప్రభుత్వం అని మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి, గ్రామాలలో నివసిస్తున్న రైతుల కు రూ. 50కే ఉచిత కరెంటు, బడుగు బలహీన వ ర్గాలకు విద్య,వైద్యం ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటి వర్గాల కు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినారన్నారు. చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐ టీ రంగంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కల్పించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకట నారాయణ ,మండల మైనారిటీ అధ్యక్షులు జాన్‌మియా,కుక్కల సాంబయ్య ,అడుప మహేష్ ,మండల సమ్మయ్య రోడ్డ ఐలయ్య ,ఎదరబోయిన సాంబయ్య ,తొగరి రాజాలు తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారి

డీఈఈ సిరాజ్ మొహినుద్దీన్ అరెస్ట్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లక్ష్మీపురం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో బుధవారం రాత్రి అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఓ కాంట్రాక్టర్ నుండి మార్కెటింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిరాజ్ మొహినుద్దీన్ రూ.30వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు. హనుమకొండ ప్రాంతానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు రూ.కోటి 40 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టారు. పనులు పూర్తయినప్పటికీ సదరు కాంట్రాక్టర్ కు బిల్లు చెల్లించకుండా డిఈఈ సిరాజ్ మొహినుద్దీన్ ఇబ్బందులకు గురిచేశాడు. చివరికి రూ. 60వేలు లంచం ఇస్తేనే బిల్లు చెల్లిస్తానని చెప్పారు.

అందుకు ఒప్పుకున్నట్లు నటించిన కాంట్రాక్టర్ మొదటి విడతగా రూ. 30వేలు ఇస్తానని, కొన్ని రోజులలో మిగతా మొత్తం చెల్లిస్తానని అన్నాడు. సదరు అధికారి తీరితో విసిగివేసారిన కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. బుధవారం కాంట్రాక్టర్ నుండి డిఈఈ సిరాజ్ మొహినుద్దీన్ రూ 30వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండుగా పట్టుకున్నారు.

అద్భుతం సృష్టించిన హస్త కళాకారుడు

నవతెలంగాణ-చెన్నారావుపేట



అతనికి క్లిష్టమైన చెక్కపని నైపు ణ్యాలకు ప్రసిద్ధి చెందాడు. మండల కేంద్రంలోని ఎల్లగూడెం గ్రామానికి చెందిన కుదరుపాక జగదీశ్వర్ చిన్న తనం నుండి బీదరికం అడ్డు కావ డంతో కలపవృత్తి చేసుకుంటూ జీవ నం కొనసాగించేవాడు. అతనికి ఫర్నిచర్ బొమ్మలు, మరిన్ని వంటి అనేక చిన్న చిన్న వస్తువులను తయారు చేసేవాడు. కాని వాటిలో ఏవి అతని తాజా ప్రాజెక్టు వలే నిలిచిపోయాయి. జగదీశ్వర్ ప్రపంచంలోనే అతిపెద్ద చేతితో తయారుచేసిన చెక్క పెన్నును తయారు చేశారు. ఆ చెక్క పెన్ను 27 అడుగుల 9 అంగుళాలు పొడవు , ఐదు అడుగులు వెడల్పు, 80 కిలోల బరువు కలిగి ఉంటుందని అన్నారు. ఈ చెక్క పెన్ను కొన్ని పనిముట్లు, తన సొంత నైపుణ్యం తప్ప మరిమి లేకుండా మూడు నెలలు కష్టపడి పూర్తి చేశాను అన్నారు. అతను పెన్ బాడిని రూపొందించడానికి స్థానికంగా లభించే కలపను ఉపయోగించారన్నాడు, దీని ద్వారా హ్యాండ్ డి వెర్డెన్ పెన్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రపంచ రికార్డు బి ఆర్ సగవన్ ద్వారా జనవరి 26, 2023లో ప్రపంచ వ్యాప్త బుక్ ఆఫ్ రికార్డులో రికార్డు సృష్టించానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ, దాతలు గాని నా నైపుణ్యాన్ని గుర్తించి ఆర్థికంగా ఆదుకుంటే మరిన్ని పురాతన ప్రసిద్ధిగాంచిన చెక్కపని నైపుణ్యాలను తెలంగాణకు పేరు వచ్చేలా ప్రదర్శిస్తానని 'నవ తెలంగాణ'కు తెలిపారు.

నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ వి. నరేష్ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.నరేష్ మాట్లాడారు.ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, గోపాలమిత్ర సిబ్బంది కుమారస్వామి, గొర్ల పెంపకం దారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై శిక్షణ తరగతులు

నవతెలంగాణ-మట్టెవాడ



అసంక్రమిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వారికి ప్రభుత్వం అందించే ఉచిత మందులను అందించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ సిబ్బందికి సూచించారు. అసంక్ర మిత వ్యాధులపై జిల్లాలోని ఎన్సీడీ స్టాఫ్ నర్సు లకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య అధికారి కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .శిక్షణ శిబిరంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి వ్యక్తిని గుర్తించి వారికి అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నట్లయితే వారికి అవగాహన కల్పించి ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే మందులను ఆశా కార్యకర్తల ద్వారా ఆరోగ్య కార్యకర్తల ద్వారా పంపిణీ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు , డిప్యూటీ డెమోలు అనిల్ కుమార్ ,రాజ్ కుమార్ ,జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ ప్రకాశ్ రెడ్డి, డిపిఒ అర్చన, సిసి రామలింగయ్య, ఎన్సిడి స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఆడబిడ్డల కళ్యాణం కోసం పేద ప్రజలు కూడా కష్టపడే రోజులు పోయాయని అన్నారు. అర్హులకు సకాలంలో ప్రభుత్వం నుండి వచ్చే లబ్ధిం చేకూరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, సూర్యతండ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరి రెడ్డి, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, భాషబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా మానిటరింగ్ సెల్ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్



నీటి సరఫరా లో గల లోటు పాట్లను అధిగమించ డానికి ఏర్పాటు చేసిన మానిటరింగ్‌సెల్‌ను నగర మేయర్ గుండు సుధారాణి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి ప్రత్యేక వాటర్ సప్లై నిపుణులను పంపి అధ్యయనం చేసి ఇక్కడి నీటి సరఫరా లో ఉన్న లోటు పాట్లను, ఇబ్బందు లను గుర్తించిన నేపధ్యం లో చివరి ఇంటి వరకు నీటి సరఫరా సక్రమంగా జరగాలన్న ఉద్దేశ్యం తో బల్దియా వ్యాప్తం గా ఉన్న వివిధ ప్రాంతాల్లో ఉన్న టెయిల్ ఎండ్ పాయింట్ ప్రాంతాల నుండి సుమారు 700 గృహాలకు చెందిన మొబైల్ నంబర్లను ఇప్పటికే సేకరించడం జరిగిందని,ఇక నుండి మానిటరింగ్ సెల్ సిబ్బంది ఫోన్ చేసి నీటి సరఫరా లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరి స్తారని అన్నారు.ఈ సందర్భం గా నగర వ్యాప్తం గా ఉన్న విభిన్న ప్రాంతాల టెయిల్ ఎండ్ వాసులకు ఫోన్ చేసి మేయర్ తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, నరేందర్, సారంగం తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-2024 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఈనెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సమ్మయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 23 న ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-శాయంపేట

దళిత వర్గానికి చెందిన 14 ఏళ్ల బాలుడిని తరాజు ముట్టుకున్నాడనే నేపంతో కులం పేరుతో దూషిస్తూ దారుణంగా కొట్టిన వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాలుడుపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మండలంలోని పెద్దకోడెపాకలో దళిత వర్గానికి చెందిన 14 ఏళ్ల మంద కళ్యాణ్ ఈనెల 6న కూల్ డ్రింక్స్ కొనుగోలు చేయడానికి స్థానికంగా ఉన్న మేఘన కిరాణా షాపుకు వెళ్లి తరాజు బాటు తీసాడనే నేపంతో షాపు యజమాని రాజోజు రాజేందర్, అతని భార్యబాలుడు పై కులం పేరుతో దూషిస్తూ దారుణంగా కొట్టాడని, బాలుడు తండ్రి డివైఎఫ్ఐ నాయకులను సంప్రదించినట్లు తెలిపారు. గాయపడిన బాలుడిని ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు. గాయపడిన బాలుడు పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి బాలుని ఆదుకోవాలని, ఈ ఘటనపై చైల్డ్ వెల్ఫేర్ అధికారులు విచారణ చేపట్టి బాలుడికి తగిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు.

పొనుగోటి కుటుంబానికి...

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి సోమేశ్వరరావు తల్లి పొనుగోడు సుదేష్ణ దేవి అనారోగ్యంతో మృతి చెందారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు బుధవారం శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులు సోమేశ్వర రావు, వేణుగోపాలరావు గార్లకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐట్టే శంసుందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బిజ్జాల అనిల్, జై సింగ్ నాయక్, కపాకర్ రాజు, ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ బాధ్యతలను సక్రమంగా ముందుండి నడిపించాలని నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మార్క ప్రకాష్ అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 30 రోజులుగా నిర్వహిస్తున్న ఉచితకుట్టు శిక్షణ శిబిరంలో 50 మంది శిక్షణ పొందారు. వీరికి శిక్షణను ఇచ్చిన ఇన్చార్జి రాధిక, ట్రైనర్ సరితకు నవయుగ యూత్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. శిక్షణ పొందిన 50 మంది మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మార్క శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాచర్ల అరవింద్, ఉప అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, కొత్తూరు కర్ణాకర్, సినీ కళాకారుడు దర్శకుడు గట్టు నవీన్ కుమార్ పాల్గొన్నారు.



పంటలు ఎండిపోతున్నాయ్

సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు - కాల్వల్లో చుక్క నీరు లేని వైనం

వందల ఎకరాల్లో ఎండుతున్న పంటలు - సాగునీరు అందించి పంటలను కాపాడాలి





నవతెలంగాణ-పాలకుర్తి

స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు కాలువలో ఉన్న సాగునీటిపై ఆధారపడిన రైతులు పలు రకాల పంటలను సాగు చేసుకున్నారు. కాలువల్లో సాగునీరు లేకపోవడంతో పంటలన్నీ ఎండిపోతున్నాయి. గత నెల రోజులుగా కాలువల్లో చుక్క నీరు లేకపోవడంతో పంటలన్నీ ఎండిన దుస్థితి కనబడుతుంది. స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి 4 ఎల్ కెనాల్ చెన్నూరు రిజర్వాయర్ వరకు తవ్వారు. చెన్నూరు రిజర్వాయర్ వరకు ఉన్న కెనాల్‌లో స్టేషన్ ఘన్పూర్ మండలంలోని బోయిని గూడెం, ఇప్పగూడెం, అక్కపెల్లి గూడెం, రంగరాయ గూడెంలతో పాటు పాలకుర్తి మండలంలోని కోతుల బాద్, తిరుమలగిరి, ఈరవెన్ను, శాతాపురం, మైలారం, దేవరుప్పుల మండలంలోని మాదాపురం, ధర్మాపురంలతో పాటు పలు గ్రామాలకు చెందిన రైతులు కాలువలో ఉన్న సాగునీటిపై ఆధారపడి మొక్కజొన్న, మిరప, వరి పంటలను సుమారుగా 500 ఎకరాల్లో సాగు చేసుకున్నారు. పంట చేతి కొచ్చే దశలోనే కాలువల్లో సాగునీరు లేకపోవడంతో వరి పంటలు నెర్రెలు బారడంతో పాటు మిర్చి, మొక్కజొన్న పంటలు ఎండిపోయాయి. గత నెల రోజులుగా కాలువల్లో సాగునీరు లేకపోవడంతో రైతులు పంటలను కాపాడుకోవడం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ పంటలను కాపాడుకో లేకపోయారు. గత నెల రోజుల క్రితం వరకు పంటలకు సాగునీరు ఉన్నప్పటికీ వరద కాలువ ద్వారా నీటిని వృథాగా వదిలారని విమర్శలు ఉన్నాయి. పంటలకు సరిపడా సాగునీరు అందించలేమని అధికారులు ముందస్తుగా చెప్పి ఉంటే పంటలు వేసే వాళ్ళము కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలను కాపాడుకునే పరిస్థితుల్లో సాగునీరు లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని వాపోవుచున్నారు. పలుమార్లు అధికారులను కాలువల ద్వారా సాగునీరు అందించాలని కోరినప్పటికీ స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో నీటిమట్టం తక్కువ ఉందనే సమాధానం చెప్పడంతో పంటలన్నీ ఎండిపోయి, బీళ్ళుగా మారాయి. పంటలు ఎండిపోవడంతో పశువులకు పశుపోషణ నిమిత్తం పంటలు మారాయి. రైతాంగానికి సాగునీరు అందించి పంటలను కాపాడే విధంగా పాలకులు దృష్టి పెట్టాలని రైతులు కోరుచున్నారు.

పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు : వెంకటరెడ్డి రైతు కోతులాబాద్

కాలువలో ఉన్న సాగునీటిపై ఆధారపడి 5 ఎకరాల్లో మొక్కజొన్న పంటను వేశాను. సుమారుగా 1,50,000 పెట్టుబడి అయినది. సమయానికి కాలువల ద్వారా పంటకు సాగునీరు అందక పోవడంతో పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు. రైతాంగాన్ని సాగునీరు అందించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం అంటి ముట్టనట్టుగా వ్యవహరించడంతో కాలువలో ఉండే నీటపై ఆధారపడి పంటలు సాగు చేసుకున్న రైతులు అందరికీ నష్టం వాటిల్లింది. అవసరానికి ఉపయోగపడని సాగునీరు అవసరమా అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేసుకున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి రిజర్వాయర్లలో నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయకుండానే, పంటలు ఎండిపోయేందుకు కుట్రలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులతో పాలకుల చెలగాటం
మాచర్ల సారయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

కాలువల ద్వారా వచ్చే రిజర్వాయర్ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేసుకున్న రైతులను ఆదుకోవడంలో పాలకులు విఫలమయ్యారు. పంటలను కాపాడేందుకు సకాలంలో సాగునీరు ఇవ్వకుండా రైతులతో చెలగాటం ఆడుతున్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటూనే రైతులు వేసుకున్న పంటలను కాపాడడంలో పాలకులు నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నారు. రెండు పంటలకు సరిపడా నీటిని రిజర్వాయర్ల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టి ప్రస్తుత తరుణములో పంటలను కాపాడేందుకు నీటిని విడుదల చేయాలి. లేని ఎడల రైతులందరిని సమీకరించి ఆందోళన చేస్తాం.

త్వరలో కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తాం
రఘు, ఏఈ భారీ నీటిపారుదల శాఖ

ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్‌లోకి పంపుల ద్వారా నీటి సామర్థ్యాన్ని పెంచుతున్నాం. స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్లో నీటి నిలువ పెరిగిన వెంటనే రైతులకు సాగునీరు అందిస్తాం. రైతులు ఆందోళన చెందవద్దు.

జనార్ధన్ రెడ్డిని పదవి నుంచి తొలగించాలి



నవతెలంగాణ-నర్సంపేట

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని వెంటనే పదవీ నుంచి తొలగించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పేపర్ లీకేజీల వ్యవహారంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ నిర్వహిస్తున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారంపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కన్పిస్తుందన్నారు. వారి తప్పిదం వల్ల అనేక మంది అభ్యర్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లీకేజీకి చైర్మన్ జనార్ధన్ రెడ్డి బాధ్యులుగా ప్రభుత్వం పదవీ నుంచి తొలగించాలన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే పరీక్షల తేదిలను ప్రకటించి యువత భవిష్యత్‌కు తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంశీ, కుమార్, రమేష్, రాజు, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలి

ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి కళ్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ



నవతెలంగాణ-నర్సంపేట

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడడంలో నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కళ్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్రం అవలంబిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర నర్సంపేటకు చేరుకొంది. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానిక పూలమాల వేసిన అనంతరం మేయిన్ రోడ్డు మీదిగా తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా చేరుకొన్నారు.ఈ సందర్భంగా ప్రణయదీప్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల్లో బీజేపీ హామీనిచ్చి తొమ్మిదేండ్లగా కాలయాపన చేస్తూ వచ్చిందన్నారు. మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే బీజేపీని గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. వర్గీకరణ సాధనకై ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ఢిల్లీ జయప్రదం చేయాలన్నారు. ఏప్రిల్ 4న హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధిస్తామన్నారు. ఈ గడువులోపు కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీటీపీఎస్ నాయకులు అందె రవి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, జన్ను మధుకర్, ఇనుముల పూర్ణయ్య, జన్ను రవి, అబ్బదాసి దిలీప్, పర్లపల్లి దీపక్, మునిగె యాకూబ్, మాదాసి బాబు, జలగం రమేష్, లావణ్య, విజయ, రజిత, కవిత, చారి, కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లించాలని ఇంటి తలుపులు తొలగించిన సిబ్బంది

నవతెలంగాణ-గూడూరు

మార్ట్ గేజ్‌లోన్ తీసుకున్న వారు తిరిగి చెల్లించని యెడల ఇంటి తలుపులు తొలగించిన డిసిసి బ్యాంకు సిబ్బంది.పూర్తి వివరాల ప్రకారం మదనపురం చెందిన మాజీ సర్పంచ్ వీరేంద్రనాయక్ తండ్రి మోహన్ నాయక్ 2021లో డిసిసి బ్యాంకులో మార్టిగేజ్ లోన్ నాలుగున్నర లక్షలు పెట్టుబడి కోసం తీసుకున్నాడు. కొద్దిరోజుల తర్వాత మోహన్ నాయక్‌అనారోగ్యానికి గురయ్యారు.ఆయన కొడుకు మొదటి కిస్తీగా 60000 బ్యాంకుకు చెల్లించారు. రెండు కిస్తీలు పెండింగ్ ఉండడంతో డిసిసి అధికారులు పలుమార్లు పేమెంటు చేయాలని అడిగి పలు నోటీసులు అందజేశారు. గత 10వ తేదీన డిసిసి బ్యాంకు పై అధికారుల ఆదేశాలను సారం మేరకు గూడూరు డిసిసి బ్యాంక్ అధికారులు సిబ్బంది పోలీసుల సహకారంతో వీరేందర్ నాయక్ ఇంటికి వెళ్లి డిసిసి లీగల్ అడ్వైజర్ ఆదేశాలతో బ్యాంకు సిబ్బందితో ఇంటి తలుపులు ఊడదీసి కొద్దిసేపటికి బిగించారు. తండ్రి తీసుకున్న అప్పుకు డిసిసి బ్యాంక్ ఆఫీసర్లు తన ఇంటి పై దాడి చేయడంపై బాధితులు వీరేంద్రనాయక్ గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకే లోన్ రికవరీలో భాగంగానే ఇంటికి వెళ్ళామని బ్యాంకు మార్ట్ గేజ్‌కి సంబంధించిన లోనుకు సంబంధించిన ఆధారాలన్ని మా వద్ద ఉన్నాయని బ్యాంక్ అధికారులు తెలిపారు.

నేరాల అదుపులో కీలకపాత్ర పోషించాలి

షీటీమ్ ఎస్ఐ విద్యాసాగర్

నవతెలంగాణ-హనుమకొండ

నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. బుధవారం ఆర్‌డీ డిగ్రీ కాలేజీ,కిషన్ పుర,హన్మకొండ లో దాదాపు200మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపైఅత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు తమాదైనా శైలిలో కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,లెక్చరర్ తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరావు గారు మాట్లాడుతూ నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోన్ నంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్ళు చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బిచ్య నాయక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, భరోసా నుండి రజిత, కాలేజీ లెక్చరర్స్ జ్యోతి,పద్మ మమత, స్వప్న ప్రవీణ్, సుదర్శన్,ప్రతాప్, సురేందర్, తిరుపతి తదితరులు హాజరైనారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-ఐనవోలు

సింగారం ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ చక్కటి వేషాధారణతో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇ.ఇందు హెచ్‌ఎంగా, బి.సుమిత్ గణిత ఉపాధ్యాయుడిగా, ఎస్ బి జాన్సన్ ఇంగ్లీష్ టీచర్‌గా,ఈ. రక్షిత తెలుగు టీచర్‌గా మరియు కె.సాత్విక్ ఆఫీస్ సబార్డినేట్‌గా నటించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా ఉడుతగూడెం ప్రధానోపాధ్యాయులు సిహెచ్. లింగారావు, నర్సింహుల గూడెం ప్రధానోపాధ్యాయులు, డి.లక్ష్మీనారాయణ వ్యవహరించారు ముఖ్యఅతిథిగా సింగారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంకి శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాడెం వెంకటయ్య, ఎస్ఎంసి సభ్యులు సింగారం ఏలియా, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎదుర్కొనే ధైర్యంలేక దిగజారుడు రాజకీయాలు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. మండలంలోని కరుణాపురం గ్రామంలో ఫాదర్ కొలంబో 96వ జన్మదిన వేడుకలు విచారణ ఫాదర్ సుధాకర్, అనంతరం కమలేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి మాట్లాడారు. ఎక్కడోపుట్టి ఈ ప్రాంతానికి వచ్చిన ప్రథముడు, చిరస్మరణీయులుగా, నేటికీ అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని కల్పించుకున్న ఫాదర్ కొలంబో జ్ఞాపకాలు మరువలేనివని కొనియాడారు. వారికి ప్రథమ శిష్యునిగా దేశంలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన తొలి తెలంగాణ ఉప ముఖ్యమంత్రిగా, నేడు ఐదవ సారి ఎమ్మెల్యేగా మరోసారిగెలువబోయే ఎమ్మెల్యేగా వారిఆశీస్సులు ఎల్లవేళలా నాపై ఉంటాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల సందర్భంగా కొందరు కావల్సుకొని ఆడియోలు, వీడియోలనీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నియోజకవర్గ ప్రజలు అధిక ఓట్లు వేసి గెలిపించారని గుర్తు చేశారు. నా వయసు 63 సంవత్సరాలు నాకు నలుగురు అక్క చెల్లెలున్నా నాపై అక్కస్సుతో, అసూయతో శత్రుత్వం పెంచుకున్న మహా గొప్ప నటులు ఉన్నారని వారు నాతో ప్రత్యక్షంగా పోరాడలేక పరోక్షంగా గుంటనక్కల్లాగా ప్రవర్తిస్తూ నియోజకవర్గ ప్రజలందరిలో చేరి, లేనిపోని మాటలతో నియోజకవర్గ ప్రజల్లో విష బీజాలు నాటుతున్నారని, ఆ గుంట నక్కల గురించి, అధిష్టానం ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని అన్నారు.వారు ఎన్ని ప్రయోగాలు చేసిన కొలంబో గారి ఆశీస్సులతో ఐదవ సారి కూడా ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని భావోద్వేగానికి లోనై ఆయన కంటతడి పెట్టారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగెల రాజు, స్థానిక సర్పంచి కలకోట అనిల్ కుమార్, రైతు సమితి సమన్వయ మండల కన్వీనర్ సోంపల్లి కరుణాకర్, నాయకులు సిక రవి, ఆరోగ్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి మాన్యశ్రీ కాన్షీరామ్

డీఎస్పీ కమిటీ మండల అధ్యక్షులు బర్ల నగేష్ మహారాజ్

నవతెలంగాణ-వర్ధన్నపేట



కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం అంటూ పీడిత ప్రజలను ఏకం చేసి రాజ్యాధికారం వైపు నడిపించిన మహా నాయకుడు మాన్యశ్రీ కాన్సీరామ్ అని డి.ఎస్.పి మండల అధ్యక్షులు బర్ల నగేష్ మహారాజ్ అన్నారు. మండలంలోని కట్రాల గ్రామంలో సత్యశోధన లైబ్రరీ, వర్ధన్నపేట మండల డీఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సీరామ్ గారి 89వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జిల్లా కమిటీ కోశాధికారి, వర్ధన్నపేట మండల జేఠ కోఆర్డినేటర్ రొడ్డ మురళీ కృష్ణ కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. కాన్సిరాం జయంతిని ఉద్దేశించి మండల డిఎస్పి కమిటీ అధ్యక్షులు బర్ల నగేష్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్సిరాం 1934 మార్చి 15న పంజాబ్ రాష్ట్రం రోపడ్ జిల్లా కావాస్పూర్ గ్రామంలో జన్మించారు. బీఎస్సీ చదివి రక్షణ శాఖలో చేరారు అని తెలిపారు. 1965లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు సెలవు ప్రకటించాలని చేపట్టిన ఆందోళనతో ఆయన ఉద్యమ జీవితం ప్రారంభమై అంబేద్కర్ రాసిన 'కుల నిర్మూలన' పుస్తకం స్ఫూర్తితో పీడిత వర్గాల జీవితాల్ని రాజ్యాధికారం దిశగా తన నాయకత్వంలో ముందుకు నడిపారు అని అన్నారు. గౌతమ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహూ మహారాజ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, నారాయణ గురు, పెరియార్ లాంటి వారిని గురువులుగా భావించి వారి ప్రభావంతోనే 1971లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. 1978లో బామ్‌సెఫ్ ఏర్పాటు చేశాడు. తన తల్లికి 30 పేజీల ఉత్తరం రాస్తూ కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను నా కోసం మీరు వెతక వద్దు అని ఇంటి నుంచి బయటికి వెళ్లి చనిపోయే వరకు ఇంటికి వెళ్లలేదు, ఒక ఓటు-ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి. ప్రజల భూమి మీద ప్రజలకు హక్కు లేదా? అనేవాడు. అదేవిధంగా వర్ధన్నపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హైదరాబాదులో జరిగే కాన్సీరామ్ జయంతి కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడారిగూ డెం గ్రామం సర్పంచి మంద సతీష్, డిఎస్పి మండల కార్యదర్శి తుమ్మల ప్రశాంత్ మహారాజ్, మీడియా ఇన్చార్జి తూల్ల హరీష్ మహారాజ్, మండల కమిటీ సభ్యులు కంజర్ల రంజిత్, గడ్డం ప్రదీప్ కుమార్ గ్రామ పెద్దలు తాటికాయల కొమ్మాలు, కంజర్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్య ను వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, కమిషనర్ గొడిశాల రవీందర్ బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, కమిషనర్‌లు నూతనంగా ఏర్పడిన వర్ధన్నపేట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించడానికి సహకరించాలని కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి మున్సిపాలిటీ ఆర్థిక పరిపుష్టికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.



విజయవంతంగా హాత్ సే హాత్ జోడో పాదయాత్ర

నవతెలంగాణ - నర్మెట్ట

హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి 4వ రోజు నర్మెట్ట మండలంలోని పలు గ్రామాలు కన్నెబోయిన గూడెం,ధరవత్ తండా, భీక్య తండా, వెల్దండ, అమ్మపురం, నర్మెటలో పర్యటించి ప్రజలకు హాత్ సే హాత్ జోడో యాత్ర ఆవశ్యకతను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని, ఈ ప్రాంత రైతుల శ్రేయస్సు కోసం గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రాజెక్ట్ డిసైన్ చేయించిన విషయం గుర్తు చేశారు.తాను జడ్పీటీసీగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప కొత్తగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని, ఇక్కడి విద్యార్థుల కోసం తన స్వంత స్థలాన్ని దానం చేసి పాఠశాల నిర్మాణం చేయించి వారి అభివృద్ధికి తోడ్పడ్డానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు గంగం నర్సింహ్మారెడ్డి, భూక్య జయరాం నాయక్,చెవుల పర్శరాములు,నర్మెట్ట గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెబోయిన రామ కృష్ణ,నర్మేట టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్, భూక్య కోట నాయక్,బైరగోని సురేందర్ గౌడ్ ,బైరగోని లక్ష్మయ్య, ఉప సర్పంచ్ వంద్ల బాల నర్సు, మోతె జోగనాధం, బైరగోని కనకరాజు,మాజీ ఎంపిటిసి చెక్కిల్ల నర్సమ్మ, ఇర్రి కమలాకర్ రెడ్డి, ధరవత్ లక్ష్మి కన్నెబోయిన గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను,లక్ష్మీనారాయణ, శివకుమార్, కాల్వ అశోక్, ఇమ్మడి మహేందర్,బైరగోని అంజయ్య, ఎసర్ల అంజయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి,తేజవత్ మోహన్, సోషల్ మీడియా ఇంచార్జ్ బుర్ర రాజు గౌడ్ ,ముక్కేర రాజేష్,మహేందర్,కందకట్ల విరమల్లు,మల్కాపేట ఉప సర్పంచ్ బానోత్ బాల్ సింగ్ నాయక్ ,గ్రామశాఖ అధ్యక్షుడు లాకవత్ లాల్, సురేష్, గాదేపాక శ్రీనివాస్, బొలగం రాజు గౌడ్, కలకోటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని మల్లంపల్లిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లంపల్లి గ్రామానికి చెందిన గర్వంధుల కుమారస్వామి గౌడ్ రోజువారీగా తాటి చెట్టు ఎక్కేవాడని తెలిపారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి క్రింద పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయని, మెరుగైన చికిత్స కోసం హనుమకొండకు తరలించారని తెలిపారు.

గాయపడిన కుమారస్వామి గౌడ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మ గాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్ గౌడ్, గ్రామస్తులు గర్వందుల మల్లేష్ గౌడ్ లు కోరారు.

శ్రీనివాస్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్త శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృత దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం టౌన్ ప్రెసిడెంట్ కోడూరి మహాత్మా చారి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఎంపీటీసీ1 నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్, ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, కోశాధికారి దేవరకొండ రమేష్,మండల బీసీసెల్ అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, సహాయ కార్యదర్శి నీల మల్లేష్, సీనియర్ నాయకులు లక్కార్సు వెంకటేష్, జ్యోతి భాస్కర్, బొమ్మెర్ల యాదగిరి, గొర్ల అబ్బులు నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి చాలా బాధాకరం అన్నారు.

ఇంటర్ పరీక్షలకు 22 మంది గైర్హాజర్

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 22 మంది విద్యార్థిని, విద్యార్థులు గైరాజర్ అయ్యారని పరీక్షల కేంద్రం సిఎస్ అనుముల లక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 298 మంది హాజరు కావాల్సి ఉండగా అందులో 22 మంది గైర్హాజర్ అయ్యారని అన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు.

తల్లిని మించిన దైవం లేదు

మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు

నవతెలంగాణ-నెల్లికుదురు

నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి దీవెన గొప్పదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగమ్ముల సుధాకర్ రావు అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ తల్లి బత్తిని రామతార శుక్రవారం ప్రథమ వర్ధంతి జరగనుండగా ముందస్తుగా బుధవారం వారి కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత పర్సనల్ పీఏ నాతో నమ్మకంగా నడిచిన వ్యక్తి, వ్యక్తిగత సహాయకుడు అయినా బత్తిని అనిల్ గౌడ్ తల్లి దండ్రులు కొన్ని రోజుల క్రితం మరణించడం బాధాకరమని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ తన భుజంపై కార్యకర్తల సమస్యలను వేసుకొని తన సమస్యగా భావించి పెద్దల దగ్గరికి సమస్యలను తీసుకొని వచ్చి పార్టీ కార్యకర్తల సమస్యను పరిష్కరించేంత వరకు పోరాడే వ్యక్తి అని అన్నారు. అతనికి ఎంపీటీసీ పదవి వచ్చిన తరుణంలో తల్లి దండ్రులను కోల్పోవడం బాధాకరమని అన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ బీఆర్ఎస్ యూత్ గ్రామ అధ్యక్షుడు బొమ్మర అనిల్ గౌడ్. మెరుగు సత్యనారాయణ గౌడ్. సిరిసిల్ల వెంకన్న. శ్రీను తదితరులు పాల్గొన్నారు.